జనసముద్రం
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం - 06 - డిసెంబర్- 2024

# పీఎస్ఎల్వీ సీ-59 సూపర్ సక్సెస్..

మొదటి పేజి తరువాయి

సూపర్ సక్సెస్ అయ్యింది. ప్రోబా-3 ఉపగ్రహాలను కక్ష్యలోకి విజయవంతంగా పంపింది. ఈ ప్రోబా-3ని యూరోపియన్ స్పేస్ ఏజెన్సీ రూపొందించింది. సూర్యుడిపై పరిశోధలనకు గానూ ఈ ప్రోబా-3 ఉపయోగపడనుంది. ఈ ఉపగ్రహాలు సూర్యకిరణాలపై మరింత డెప్త్గా అధ్యయనం చేయనున్నాయి. కరోనా పరిశీలనలో ఇబ్బందులను అధిగమించేలా ఈ ఉపగ్రహాలను రూపొందించారు శాస్త్రవేత్తలు. వాస్తవానికి బుధవారం సాయంత్రం 4:08 గంటలకు ప్రయోగించాల్సిన పీఎస్ఎల్వీ సీ-59 రాకెట్ ప్రయోగం వాయిదా పడింది. నిన్న మధ్యాహ్నం 2:38 నిమిషాలకు శ్రీహరికోట సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్లో దీనికి కౌంట్ డౌన్ మొదలైంది. ఇంతలో సాంకేతిక సమస్య తలెత్తడంతో ఈ ప్రయోగాన్ని గురువారానికి వాయిదా వేశారు. గురువారం సాయంత్రం 4:12 గంటలకు ఇస్రో ఈ రాకెట్ను ప్రయోగించింది. పీఎస్ఎల్వీ సి-59 ద్వారా మూడు ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చింది. యూరోపియన్ స్పేష్ ఏజెన్సీ.. ప్రోబా-3ని రూపొందించంది. ఈ మిషన్ ద్వారా రెండు ఉపగ్రహాలను నింగిలోకి పంపించారు. వీటిని ఒకే కక్ష్యంలో ఏర్పాటు చేశారు. ఇది భూమి నుంచి 60 వేల కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా సూర్యడి బాహ్య వాతావరణమైన కరోనాపై కీలక పరిశోధనలు జరపనున్నారు. దీనిపై నిఘా పెట్టడం ద్వారా ఎప్పటికప్పుడు అప్ డేట్స్ తెలుసుకోనున్నారు. ఈ రెండు ఉపగ్రహాలు పరస్పర సమన్వయంతో ఒకే భూ కక్ష్యలో పయనిస్తుంటాయి. భవిష్యత్తులో కృత్రిమ సూర్యుడిని సృష్టించడం వంటి ప్రయోగాలకు కూడా ఈ ఉపగ్రహాలు కీలకం కానున్నాయి.

# భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై నివేదిక కోరిన హైకోర్టు

మొదటి పేజి తరువాయి

కూడిన భోజనాన్ని అందించాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. భోజనం వికటించి విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనల్లో నివేదికను సమర్పించాలని స్పష్టం చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అంశంపై పిటిషన్ దాఖలైంది. ఈ పిటిషన్పై హైకోర్టు విచారణ జరిపింది. భోజనం వికటించిన ఘటనల్లో ప్రభుత్వం రెండు కమిటీలను ఏర్పాటు చేసిందని ఏఏజీ హైకోర్టుకు తెలిపారు. ఈ ఘటనల్లో బాధ్యులైన వారిని ఇప్పటికే సస్పెండ్ చేసినట్లు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. నాణ్యమైన భోజనం అందించేందుకు ఏజెన్సీలకు చెల్లించే నిధులను 40 శాతం పెంచినట్లు తెలిపారు. పీఎం పోషణ్ పథకంలో భాగంగా గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయి కమిటీలు ఉండాలని విచారణ సందర్భంగా పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టులో వాదనలు వినిపించారు. కమిటీల పర్యవేక్షణ సరిగ్గా లేకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ఈ కమిటీలు సరిగ్గా పని చేసేలా ఆదేశించాలని కోర్టును కోరారు. తదుపరి విచారణను కోర్టు 6 వారాలకు వాయిదా వేసింది.

# ప్రభుత్వ తప్పులపై ప్రశ్నిస్తే కేసులా..?

మొదటి పేజి తరువాయి

చివరకు ప్రజలపై కూడా కేసులు నమోదు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం హింసిస్తుందని కేటీఆర్ నిప్పులు చెరిగారు. కేసులు.. కేసులు.. కేసులు.. ఈ పేర్లతో అటు ప్రజలను, ఇటు ప్రతిపక్షాన్ని బెదిరింపులకు గురి చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. కాసులు మీకు %-% కేసులు మాకు.. సూటుకేసులు మీకు.. అరెస్టులు మాకు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు మా నాయకులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి గార్లతోపాటు మా ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం.. తక్షణం విడుదల చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చివరగా జాగో తెలంగాణ జాగో అని కేటీఆర్ నినదించారు.

# తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్కు షాక్..

మొదటి పేజి తరువాయి

కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులకు వ్యతిరేకం అని చెప్పిన ఆయన.. కేసీఆర్ ప్రభుత్వం చేసిన ఫిరాయింపులకు, ఇప్పటి ఫిరాయింపులకు తేడా ఉందన్నారు. నాడు కేసీఆర్కి పూర్తి మెజార్టీ ఇచ్చినా ఫిరాయింపులు చేశారని విమర్శించారు. ప్రభుత్వాన్ని పడగొడుతాం అంటే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ పార్టీలోకి వచ్చారని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పాలన పట్ల ఆకర్షితులవుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. తమ పార్టీలో చేరేందుకు సిద్ధంగా ఉన్నారని మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ఇదే సమయంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావు అరెస్ట్పై మహేష్ గౌడ్ కీలక వ్యాఖ్యలు చేశారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటామంటే కుదరని చెప్పారు. తాము ఎన్నో సార్లు గృహ నిర్బంధాలకు గురయ్యామన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో నిర్బంధం ఎలా ఉండేదో హరీష్ రావు గుర్తు చేసుకోవాలని సూచించారు. అడ్డమైన బాష మాట్లాడుతాం.. అధికారులను తిడుతామంటే చట్టం తన పని తాను చేసుకొని పోతుందన్నారాయన. నిరసన తెలిపే హక్కును అడ్డుకోబోమన్నారు. హరీష్ రావు నానా యాగీ చేయాల్సిన అవసరం ఏముందని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. కేసీఆర్ ఇప్పటికైనా ఆ పార్టీ అల్లరి మూకలను కంట్రోల్ చేయాలని హితవు చెప్పారు. లేదంటే తీవ్ర పరిణామాలుంటాయని హెచ్చరించారు.

### సోయం బాబురావు, ఆత్రం సక్కు కామెంట్స్..

ఈ సందర్భంగా సోయం బాబురావు మాట్లాడుతూ కీలక కామెంట్స్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నచ్చి పార్టీలో చేరినట్లు తెలిపారు. రేవంత్ రెడ్డి తన అభిమాన నాయకుడు అని చెప్పారు. పదేళ్లలో పరిష్కారం కాని సమస్యలన్నింటినీ రేవంత్ రెడ్డి పరిష్కరిస్తున్నారని చెప్పారు. ఉద్యమ సమయంలో కాంగ్రెస్ పార్టీపై తాను చేసిన విమర్శలకు చింతిస్తున్నానని బాబురావు ప్రకటించారు. ఇక ఆత్రం సక్కు మాట్లాడుతూ.. ఆదివాసీల సంరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో పని చేస్తుందన్నారు. మైదాన ప్రాంతంతో పాటు.. ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధిపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకుంటుందని, అందుకే పార్టీలోకి చేరుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వ కార్యక్రమాలను గడపగడపకి తీసుకెళ్తానని చెప్పారు.

# దేవేంద్ర ఫడ్నవీస్కు పవన్ శుభాకాంక్షలు.

మొదటి పేజి తరువాయి



ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలి యజేశారు. ప్రధాని మోదీ మార్గదర్శకత్వంలో ఆయన విజన్ స్ఫూర్తి తో ఫడ్నవీస్ డైనమిక్ నాయకత్వం మహారాష్ట్ర పురోగతిని కొత్త శిఖరాలవైపు నడిపిస్తుందని ఆకాంక్షించారు. వ్యక్తిగత కారణాల వల్ల ఫడ్నవీస్ ప్రమాణ స్వీకారానికి వెళ్లలేక పోతున్నట్లు తెలిపారు. సింగపూర్లో చదువుకుంటున్న తన కుమారుడు విద్యాసంస్థ కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉన్నందున ముంబై వెళ్లలేకపోతున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వెల్లడించారు.

### ముంబైకి సీఎం చంద్రబాబు

మరోవైపు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముంబై బయలుదేరి వెళ్లారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీస్ ప్రమాణస్వీకార కార్యక్రమానికి సీఎం హాజరుకానున్నారు. సాయంత్రం ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొని రాత్రికి ముంబై నుంచి నేరుగా విశాఖపట్నం వెళ్లనున్నారు. రాత్రికి జిల్లా పార్టీ తెలుగుదేశం కార్యాలయంలో చంద్రబాబు బస చేయనున్నారు. రేపు (శుక్రవారం) విశాఖలో జరిగే 'డీప్టెక్' సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొననున్నారు.

# ప్రోబా 3 సక్సెస్.. శాస్త్రవేత్తలకు ఇస్రో చైర్మన్ అభినందనలు

మొదటి పేజి తరువాయి



భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ మరోసారి చరిత్ర సృష్టించింది. గతంలో ఆదిత్య ఎల్-1 మిషన్ను చేపట్టిన ఇస్రో తాజాగా.. ప్రోబా-3 మిషన్ ప్రయోగించింది. ఇవాళ సాయంత్రం చేపట్టిన ఈ ప్రయోగం సక్సెస్ అయ్యింది. సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రం నుంచి పీఎస్ఎల్వీ-సీ59 రాకెట్ నిప్పులు చిమ్ముతూ నింగిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రయోగం విజయవంతం కావడం పట్ల ఇస్రో శాస్త్రవేత్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలకు ఇస్రో చైర్మన్ ఎస్. సోమ్నాథ్ అభినందనలు తెలిపారు. ప్రోబా-3 ఉపగ్రహాలను విజయవంతంగా నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టినట్లు చెప్పారు. ఇస్రో వాణిజ్య విభాగం న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ సహకారంతో ప్రోబా-3ని ప్రయోగించింది. ప్రోబా-3 మిషన్లో రెండు ఉపగ్రహాలు (కరోనాగ్రాఫ్ స్పేస్క్రాఫ్ట్, ఆక్యుల్టర్ స్పేస్క్రాఫ్ట్) ఉన్నాయి. మొత్తం దాదాపు 550 కిలోల బరువు ఉండే ఈ ఉపగ్రహాలను అతి దీర్ఘవృత్తాకార కక్ష్యలో ప్రవేశపెడతారు. కృత్రిమ గ్రహణాన్ని సృష్టించడం ద్వారా సూర్యుడి బాహ్య వాతావరణమైన కరోనాను అధ్యయనం చేయడమే ప్రోబా-3 లక్ష్యం. ఆ రెండు ఉపగ్రహాలు పరస్పరం సమన్వయం చేసుకుంటూ క్రమపద్ధతిలో భూకక్ష్యలో విహరించనున్నాయి.

# రైతులు.. మీరు మోసపోవద్దు

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నక్కా ఆనందబాబుతో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను మంత్రులు పరిశీలించారు. అనంతరం మంత్రి పార్థసారథి మాట్లాడుతూ.. ధాన్యం తేమ శాతం 17% నుంచి 25% వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. బయట తక్కువ ధరకే అమ్ముకొని రైతులు మోసపోవద్దన్నారు. రైతుల దగ్గర్నుంచి ప్రతి గింజ ధాన్యం ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు.

అందుకే ప్రమాణస్వీకారానికి వెళ్లలేకపోతున్నా.

మిల్లర్లు ఎవరైనా సరే తేమ శాతం ఎక్కువ ఉందని రైతులను ఇబ్బంది పెడితే రైస్ మిల్లులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. రైతు భరోసా కేంద్రాల్లో వారితో పాటు మిల్లర్లు కూడా ఒకళ్ళు అందుబాటులో ఉండాలన్నారు. తేమశాతం పరిశీలించి ఫైనల్ చేయాలని సూచించారు. గత వైసీపీ హయాంలో ధాన్యం కొనుగోలు చేసిన ఆరు ఏడు నెలలకు గాని డబ్బులు రైతులు ఎకౌంట్లో పడేవి కాదని.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 24 గంటల్లో రైతుల అకౌంట్లో డబ్బులు వస్తున్నామని మంత్రి పార్థసారథి వెల్లడించారు.

రైతులకు ప్రభుత్వం అండ: నక్కా ఆనందబాబు

వర్షాలకు రైతులు కొంతమంది ఇబ్బంది పడ్డారని ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు అన్నారు. కూటమి ప్రభుత్వం హయంలో రైతులకు



ఎలాంటి నష్టం జరగకుండా పంట కొనుగోలు చేస్తున్నామన్నారు. మిల్లర్లు అవకతవకలు చేస్తే అధికారులు చర్యలు తీసుకుంటారన్నారు. రైతులెవరు నష్టపోవద్దని.. ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. గతంలో ధాన్యం కొనుగోలు చేసిన ఆరు ఏడు నెలలకు కూడా డబ్బులు పడతాయో లేదో తెలిసేది కాదన్నారు. వైసీపీ పార్టీ నాయకులు బ్రోకర్లు అవతారమెత్తి రైతులను మోసం చేశారని నక్కా ఆనంద్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఉత్త చేతులతో చిరుతను బంధించిన గ్రామస్థులు..

మంత్రి గొట్టిపాటి ఆగ్రహం...

వేమూరు నియోజకవర్గంలో పట్టపగలే లైట్లు వెలుగుతుండడంపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొందన్నారు. ప్రజలే స్వచ్ఛందంగా పగటి పూట విద్యుత్ దీపాలు వెలగడాన్ని ఫోటోలు తీసి పంపిస్తున్నారని తెలిపారు. విద్యుత్ను అవసరాల మేరకు మాత్రమే ఉపయోగించుకోవాలని సూచించారు. విద్యుత్ను వృథా చేయకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పగటి పూట కూడా విద్యుత్ దీపాలు వెలగడంతో సంస్థపై భారం పడుతోందన్నారు. పగటిపూట వీధి దీపాలు వెలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలంటూ ఉన్నతాధికారులకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశాలు జారీ చేశారు.

# పోలవరంపై కేంద్రం నుంచి తాజా అప్డేట్..

మొదటి పేజి తరువాయి

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: పోలవరం ప్రాజెక్ట్పై కేంద్రం కీలక ప్రకటన చేసింది. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తామని కేంద్ర జలశక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్ తెలిపారు. పోలవరం నిర్మాణానికి పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. చంద్రబాబు సీఎం అయ్యాక పోలవరం నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయన్నారు. త్వరలో పోలవరం ప్రాజెక్ట్ను సందర్శిస్తానని కేంద్రమంత్రి తెలిపారు.

### రేషన్ బియ్యం అక్రమ రవాణాపై మంత్రి నాదెండ్ల కీలక వ్యాఖ్యలు

పోలవరం నిర్మాణానికి ఇప్పటికే చాలా నిధులను అందించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు పెట్టిన సొమ్మును తిరిగి చెల్లిస్తున్నామన్నారు. ఢిల్లీలో గృహప్రవేశం సందర్భంగా కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ మీడియా ప్రతినిధులకు గురువారం విందు ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో నిర్వహించిన చిట్చాట్లో పోలవరం ప్రాజెక్ట్పై కేంద్రమంత్రి ఈమేరకు ప్రకటన చేశారు. దీంతో పోలవరం ప్రాజెక్ట్పై కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. పోలవరం ప్రాజెక్ట్ ఏపీకి జీవనాడి లాంటిదని.. దీనిని 2027 నాటికి పూర్తిచేస్తామని ఢిల్లీలో కేంద్రమంత్రి తెలిపారు. కాగా జనవరి నుంచి కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం ప్రారంభంకాబోతోంది. దీన్ని 2026 మార్చి కల్లా పూర్తి చేయాలనే





లక్ష్యంతో పనులు సాగుతున్నాయి. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం 70వేల కోట్లకు చేరుకునే అవకాశం ఉంది. గోదావరి -కృష్ణా- పెన్నా నదుల అనుసంధానం కూడా ఉండబోతోంది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రాజెక్టు పనులు వేగంగా ముందుకు సాగాయి. అయితే రివర్స్ టెంటర్ కారణంగా పదిహేడు నెలల పాటు నిలిచిపోయాయి. జగన్ పాలనలో ప్రాజెక్ట్ పనులు ముందుకు సాగని పరిస్థితి. గతంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు 71.93శాతం 2014-2019 మధ్య టీడీపీ హయాంలో పూర్తి అయితే.. ఆ తరువాత ప్రభుత్వ హయాంలో కేవలం 3.84 శాతం మాత్రమే పూర్తి అయ్యాయని పార్లమెంటులో గణాంకాలను అందజేశారు. 2024-25లో రూ.12,500 కోట్లు నిధులపై కేంద్రం దృష్టిసారించింది. ఈ నిధులతో డయాఫ్రంవాల్తో పాటు పలు కీలకమైన పనులను పూర్తి చేయనున్నారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అయితే గోదావరి -కృష్ణా- పెన్నా నదుల అనుసంధానం కూడా పూర్తి అవుతుందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదనేది కేంద్రం మాట. పాత డయాఫ్రం వాల్ నష్టపోవడంతో కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణానికి రూ.1200 కోట్లు అవసరం అవుతాయని కేంద్రం అంచనా వేసింది. అలాగే ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కోసం రూ.31,500 కోట్లు అవసరం అవుతాయని సర్కార్ నిర్ణయించింది. దాన్ని కూడా ఇచ్చేందుకు కేంద్రం ముందుకు వచ్చింది. వరదల సమయంలో నీటి లీకేజ్ ప్రధాన సమస్యగా ఉండటంతో దీనికి నూతన సాంకేతికతను ఉపయోగించనున్నారు. 2019- 24 మధ్య వైసీపీ హయాంలో ప్రాజెక్ట్ నిధులు సరైన విధంగా వినియోగించలేదని విమర్శలు ఉన్నాయి. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే 7.2 లక్షల ఎకరాలకు సాగు నీరు అందించడమే కాకుండా 28.5 లక్షల మందికి తాగు నీరు అందుతుంది. 960 మోగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు కేంద్రం ప్రయారిటీగా భావిస్తోంది.

# మంత్రి నారా లోకేశ్ సమక్షంలో ఏపీ ప్రభుత్వం,

మొదటి పేజి తరువాయి

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమని తెలిపారు. గూగుల్ తో తాము చేసుకున్న ఒప్పందం ద్వారా ఏఐ రంగంలో ఆంధ్రప్రదేశ్ దూసుకుపోవడంతోపాటు యువతకు అంతర్జాతీయస్థాయి నైపుణ్య శిక్షణ లభిస్తుందని, తద్వారా అపారమైన అవకాశాలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు.

### చంద్రబాబు ఆలోచనల అమలుకు దోహదం: గూగుల్ మ్యాప్స్ జీఎం రమణి

పరిపాలన వ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ను ఉపయోగించడం ద్వారా ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలు అందించాలన్న ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆలోచనా విధానానికి అనుగుణంగా ఈ ఒప్పందం చేసుకుంటున్నామని గూగుల్ మ్యాప్స్ జనరల్ మేనేజర్ లలితా రమణి తెలిపారు. తాము ఏపీ ప్రభుత్వంతో కలిసి చేపట్టే కార్యక్రమాలు భవిష్యత్తు ఏఐ ఆధారిత సేవల్లో సాధికారిత సాధించడానికి ఆలంబనగా నిలుస్తాయని అన్నారు. ఏఐ ద్వారా సమాజానికి సానుకూల ప్రయోజనాలను పెంచడానికి కట్టుబడి ఉంది.

### గూగుల్ ఒప్పందంలోని కీలకాంశాలు

విద్య, నైపుణ్యాభివృద్ధి: విద్యార్థులు, డెవలపర్లకు ఏఐ ఆధారిత నైపుణ్యాల కోసం 10 వేల మందికి గూగుల్ ఎసెన్షియల్ పేరుతో నైపుణ్య శిక్షణ కోర్సు అందిస్తుంది. రోజువారీ జీవితంలో ని ఎలా ఉపయోగించాలి, ఏఐ ద్వారా ఉత్పాదకత, సామర్థ్యాన్ని పెంచడం వంటివి ఈ కోర్సులో అంతర్భాగంగా ఉంటాయి. సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్ జనరేటివ్ వంటి రంగాల్లో క్లౌడ్ సర్టిఫికేషన్లు, స్కిల్ బ్యాడ్జ్లను గూగుల్ అందజేస్తుంది. ప్రభుత్వ ఏజెన్సీల కోసం స్కిల్లింగ్ ప్రోగ్రామ్లను అందించడానికి ప్రభుత్వంతో సహకరిస్తుంది. కంప్యూటర్ సైన్స్ విద్యకు పెరుగుతున్న డిమాండ్కు అనుగుణంగా అధ్యాపకులకు గూగుల్ సాంకేతిక మద్దతును అందిస్తుంది. స్కిల్లింగ్ ఇనిషియేటివ్లలో డెవలపర్ కమ్యూనిటీ ప్రోగ్రామ్లు, ఆండ్రాయిడ్, యాప్ స్కిల్లింగ్ డెవలప్మెంట్ ట్రైనింగ్లకు గూగుల్ ద్వారా యాక్సెస్ లభిస్తుంది. స్టార్టప్ ఎకోసిస్టమ్ ఎనేబుల్ మెంట్: ఇన్నోవేషన్, ఎంటర్ప్రెన్యూర్షిప్ను ప్రోత్సహించడం, మెంటర్షిప్, నెట్వర్కింగ్ అవకాశాలను అందించడం, స్టార్టప్ యాక్సిలరేటర్ ప్రోగ్రామ్ల కోసం కి యాక్సెస్ని అందిస్తుంది. ఇందుకోసం సంస్థ ఆంధ్రప్రదేశ్ స్టార్టప్ ఎకోసిస్టమ్తో కలిసి పనిచేస్తుంది. దీంతోపాటు అర్హత కలిగిన స్టార్టప్లు క్లౌడ్ క్రెడిట్లు, సాంకేతిక శిక్షణ వ్యాపార మద్దతును పొందుతాయి. సుస్థిరత: గాలి నాణ్యత, పట్టణ ప్రణాళిక, విపత్తు నిర్వహణకు సంబంధించిన



సవాళ్లను పరిష్కరించడంలో గూగుల్ ఏఐ ఆధారిత సహకారం, సేవలను అందిస్తుంది. ? హెల్త్కేర్: నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపర్చడం, రోగి ఆరోగ్య ఫలితాలను వేగవంతం చేయడంలో ఏఐ సేవల వినియోగానికి సహకారం అందించడం, హెల్త్ ఇమేజింగ్ మోడల్లకు యాక్సెస్ అందించడం, లు ద్వారా హెల్త్కేర్ ఉత్పాదకరంలో అప్లికేషన్లను అన్వేషించడం, హెల్త్ డెవలపర్ ఫౌండేషన్స్ ద్వారా పరిశోధన కార్యక్రమాలకు గూగుల్ మద్దతు ఇస్తుంది. పైలట్లు: వ్యవసాయం, ట్రాఫిక్ నిర్వహణ, వెబ్సైట్ ఆధునీకరణ, పౌరుల ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలలో క్లౌడ్ టెక్నాలజీ, ప్రయోజనాలపై కీలక రంగాలలో పైలట్ ప్రాజెక్ట్లకు సహకరిస్తుంది.

# ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ను ప్రారంభించిన సీఎం

మొదటి పేజి తరువాయి

రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ యాప్ ద్వారా రేపటి (శుక్రవారం) నుంచి ఇళ్ల పథకం లబ్ధిదారుల ఎంపిక జరుగనుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. రూ.10 వేలతో ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభమైందని.. ఇవాళ రూ.5 లక్షలకు చేరుకుందన్నారు. ఇంటి నిర్మాణానికి ప్రతి పేదవాడికి.. రూ.5 లక్షల చొప్పున ఆర్థికసాయం చేస్తున్నామన్నారు.

### నాగ చైతన్య - శోభిత పెళ్లిలో అసలు హైలెట్ ఇదే

ఆత్మగౌరవంతో బతకాలనేది ప్రతి ఒక్కరి కల అని అన్నారు. ఆత్మగౌరవంతో బతకాలనే కల నెరవేరాలంటే సొంతు ఇళ్లు ఉండాలన్నారు. గుడిలేని ఊరు ఉండొచ్చేమోగానీ.. ఇందిరమ్మ ఇళ్లు లేని ఊరు లేదన్నారు. కూడు, గూడు, గుడ్డ అందరికీ అందాలనేదే కాంగ్రెస్ సర్కార్ ఆలోచన అని చెప్పుకొచ్చారు. తొలిదశలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణానికి పరిపాలన అనుమతులు ఇచ్చామన్నారు. ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తామన్నారు. తొలిదశలో అత్యంత పేదలకే మొదటి ప్రాధాన్యం ఉంటుందన్ని స్పష్టం



చేశారు. తొలిదశలో ఎస్సీలు, ఎస్టీలు, ట్రాన్స్జెండర్లు, అత్యంత పేదలకు ప్రాధాన్యం ఇస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

### మమ్మల్ని ఇరుకున పెట్టండి..

ప్రభుత్వానికి విపక్షాలు సూచనలు ఇచ్చే సంప్రదాయం గతంలో ఉండేదని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. ఆ సంప్రదాయాన్ని ఇప్పుడు దెబ్బతీస్తున్నారన్నారు. పాలక, ప్రతిపక్షాలు శత్రుపక్షాలు అన్నట్టు వ్యవహరిస్తున్నారని అన్నారు. పాలక, ప్రతిపక్షాలు కలిస్తేనే ప్రభుత్వమని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో ఇరుపక్షాలకు సమాన ప్రాధాన్యం ఉంటుందన్నారు. పెద్దమనిషిగా కేసీఆర్ సూచనలు చేయాలని హితవుపలికారు. "మాకేమీ భేషజాలు లేవు.. పాలక పక్షాన్ని ప్రశ్నించండి. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలి. అవసరమైన సూచనలు చేయాలి" అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆ ఫిర్యాదు వెనుక ఆంతర్యం ఏంటో: విజయసాయి

మొదటి పేజి తరువాయి

ఇరుక్కునే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా విజయసాయి రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సంచలన వ్యాఖ్యలు చేశారాయన. కాకినాడ పోర్టును ఏడీబీ నిధులతో ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ పోర్టును చంద్రబాబు ప్రైవేటుపరం చేశారని విజయసాయి రెడ్డి ఆరోపించారు. కాకినాడ పోర్టును కేవీరావుకు కట్టబెట్టారని ఆరోపించారు. కేవీరావును దొడ్డిదారిన సీఎండీ స్థానంలో కూర్చోబెట్టారన్నారు.

### సీబీఐతో విచారణ జరిపించాలి..

కాకినాడ పోర్టు వ్యవహారంపై 1997 నుంచి దర్యాప్తు



జరిపించాలని ఎంపీ విజయసాయి రెడ్డి డిమాండ్ చేశారు. కాకినాడ పోర్టుపై సీఐడీ కాకుండా సీబీఐతో దర్యాప్తు జరిపించాలన్నారు. జగన్తో పాటు.. తనపై పగతోనే అక్రమ కేసులు పెడుతున్నారని విజయసాయి ఆరోపించారు. సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారంటూ కూటమి ప్రభుత్వం విమర్శలు గుప్పించారు. అన్యాయం జరిగితే నాలుగున్నరేళ్ల నుంచి కేవీరావు ఏం చేస్తున్నారని విజయసాయి ప్రశ్నించారు. చంద్రబాబు రాగానే ఫిర్యాదు చేయడంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు.

### చంద్రబాబు అరెస్టు తథ్యం..

చంద్రబాబు మరో నాలుగున్నరేళ్లు అధికారంలో ఉంటారన్న విజయసాయి.. తాము అధికారంలోకి వచ్చాక ఆయనకు జైలు తథ్యం అని వ్యాఖ్యానించారు. సింగపూర్లో బ్రోకర్ పనులు చేసే వ్యక్తి కేవీరావు అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు, కేవీరావుపై హైకోర్టులో పరువునష్టం కేసు వేస్తానని అన్నారు విజయసాయి. తనకు లుకౌట్ నోటీసులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. తాను బయటకు వెళ్లాలంటే సీబీఐ అనుమతి అవసరం అని గుర్తు చేశారు. చంద్రబాబుపై న్యాయపరమైన చర్యలు చేపతామన్నారు. చంద్రబాబుకు పాలన చేతకాదని.. లోకేష్ అడ్మినిస్ట్రేటర్ కాదని వ్యాఖ్యానించారు. తండ్రి, కొడుకులు రాష్ట్రాన్ని నాశనం చేస్తున్నారన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మంచి నాయకుడని ఈ సందర్భంగా విజయసాయి అన్నారు.



## మాచర్ల వారి వివాహ కార్యక్రమానికి హాజరైన యాగంటి

జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 5. మాచర్ల పట్టణంలోని నరిశెట్టి కళ్యాణ మంటపం లో గురువారం జరిగిన తెలుగుదేశం పార్టీ 31వ బూత్ ఇన్చార్జ్ మాచర్ల బాబు కుమారుడి వివాహానికి మాచర్ల టీడీపీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు టీడీపీ నాయకులు తిక్కా కొండలు మరియు పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## మాదిగల కృతజ్ఞత సభను జయప్రదం చేయండి

లక్కిరెడ్డి పల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రంన్యూస్ డిసెంబర్ 5ఈనెల 10న విజయవాడలో జరిగే మాదిగల కృతజ్ఞతన సభ జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ మాదిగల రిజర్వేషన్ సమితి నాయకులు మద్దిరేవుల రామాంజనేయులు పేర్కొన్నారు. గురువారం ఉదయం 11 గంటలకు రాయచోటి టౌన్ ఎన్జీవో ఆవరణ నందు చలో విజయవాడ కరపత్రంలో ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కార్యచరణ అమలకు సిద్ధమవుతున్నందుకు 29 ఎస్సీ రిజర్వుడు అసెంబ్లీ సీట్లను మాదిగలకు కేటాయించి సమాన న్యాయం పాటించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర అధ్యక్షులు తెలుగు రాష్ట్రాల సమన్వయకర్త పేరు పోగు వెంకటేశ్వరరావు ఈనెల 10న విజయవాడలో మాదిగల కృతజ్ఞతను సభను నిర్వ హిస్తారని ఏపీ ఎంఆర్పిఎస్ నాయకులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిస్తూ చలో విజయవాడ కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, పేరుపోగు వెంకటేశ్వరరావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## యండపల్లి లక్ష్మీ దేవమ్మ దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి

చిన్నమండెం, జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్ 5:–

చిన్నమండెం మండలం, వండాడి గ్రామానికి చెందిన యండపల్లి లక్ష్మీదేవమ్మ దశదినకర్మ కార్యక్రమానికి గురువారం రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గారు యండల్లి లక్ష్మీదేవమ్మ కుటుంబ సభ్యులతో పలు విషయాల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రపంచ వికలాంగుల దినోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే జూలకంటి

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 5, మాచర్ల.అబ్దుల్ కలాం సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రపంచ వికలాంగుల దినోత్సవం మాచర్ల పట్టణంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొట్టమొదట వికలాంగులకు పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టింది తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని అన్నారు. ఎన్టీ రామారావు హయాంలో మొట్టమొదట 30 రూపాయలు పెన్షన్ ఇచ్చేవారని, ఆ తర్వాత 75రూ.లు, 100రూ.లు ఇచ్చారని గుర్తుచేశారు. ఇక చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు 1000, 1500, 2000 మరియు ప్రస్తుతం 6000 రూపాయలు వికలాంగులకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రపంచం మొత్తం మీద వికలాంగులకు ఎక్కువ పెన్షన్ ఇస్తున్న రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని అన్నారు. పూర్తి అంగవైకల్యం కలిగిన వికలాంగులకు పదివేలు, 15000రూ.లు ఇవ్వటం జరుగుతుందన్నారు. వైసిపి అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలలో వికలాంగుల సమస్యలపై ఉద్యమించకుండా కట్టడి చేసిందన్నారు. అలాగే వికలాంగులకు ట్రై సైకిల్స్, వీల్ చైర్లు అందజేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి కే దక్కుతుందని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి అన్నారు. వీల్ చైర్లు, ట్రై సైకిల్స్ కొరకు దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి దివ్యాంగులని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొమెర దుర్గారావు, మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు, టీడీపీ నాయకులు యెనుముల కేశవరెడ్డి మరియు పలువురు ఎన్డీయే కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు మృతిపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు జిల్లా ప్రజలకు చెప్పాలి

**ఉపాధ్యాయులకు రక్షణ కల్పించాలి**

**ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు,విద్యా శాఖ అధికారులు చర్యలు చేపట్టాలి**

**సీపీఐ – ప్రజా సంఘాల డిమాండ్**



లక్కిరెడ్డిపల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రం న్యూస్ డిసెంబర్ 5 రాయచోటి పట్టణం కొత్తపల్లి జిల్లా ఉర్దూ పాఠశాలలో ఉపాధ్యాయుడు చనిపోయిన సంఘటనపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని, చనిపోయిన ఉపాధ్యాయుడు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, ఏపీ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుక్కే విశ్వనాథ్ నాయక్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సుదీర్ కుమార్, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోటేశ్వరరావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు ప్రశాంత్, మాధవ్ కుమార్ డిమాండ్ చేశారు రాయచోటి సీపీఐ కార్యాలయంలో గురువారం సీపీఐ –ప్రజా సంఘాల నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పి సమాజంలో మేదావులను తయారు చేస్తున్న పాఠశాల గదిలో ఉపాధ్యాయుడు పై దాడి చేసి హత్య చేయడం సమాజం సిగ్గుతో తల దించుకోవాల్సిన పరిస్థితి జిల్లా కేంద్రమైన రాయచోటి లో రావడం సిగ్గుచేటన్నారు.ఉపాధ్యాయుడు మృతిపై పోలీసులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలు ప్రజలకు చెప్పి బాధ్యులకు న్యాయ స్థానంలో కఠినంగా శిక్షలు పడేలా చూడాలని వారు డిమాండ్ చేశారు జిల్లా కేంద్రమైన రాయచోటి లో ఆకతాయిలు, ర్యాగింగ్, గంజాయి వాడకం అసాంఘిక కార్యకలాపాలకు రాయచోటి కేంద్రం అవుతున్నదని వారు ఆరోపించారు.ఇలాంటి వారిపై పోలీసులు కఠినంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.తరుచూ రాష్ట్రంలో ఏదో ఒక చోట ఉపాద్యాయులపై దాడులు జరుగుతున్నాయని వీటిని అదుపు చేయడానికి డాక్టర్లకు రక్షణగా ఉన్న చట్టాలు ఉపాధ్యాయులకు ప్రత్యేక చట్టాలు రాష్ట్రంలో తీసుకురావాలని కోరారు

## కీర్తిశేషులు సబ్బేళ్ళ సత్యనారాయణ రెడ్డి జ్ఞాపకార్థం వారి భార్య లక్ష్మీ చేతులు మీదుగా స్వాములు కి అన్నదానం

జనసముద్రం న్యూస్:బిక్కవోలు,డిసెంబర్:05తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో శ్రీ అయ్యప్పస్వామి ఆలయం లో గత 15 సంవత్సరాలు గా కార్తీకమాసం లో మాలధారణ చేసిన స్వాములుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుంది.. 41వరోజు మాలధారణ చేసిన స్వాములుకి కీర్తిశేషులు సబ్బేళ్ళ సత్యనారాయణరెడ్డి జ్ఞాపకార్థం వారి భార్య లక్ష్మీ వారి కుటుంబ సభ్యులు భిక్ష ఏర్పాటు చేశారు. ఈ అన్నదానం కార్యక్రమంలో సుమారు గా 120 మంది స్వాములు, సబ్బేళ్ళ రామారెడ్డి (గురుస్వామి)శ్రీమతి గౌరీలక్ష్మి దంపతులు వారి కుమారుడు ఆనందశివారెడ్డి, అల్లుడు మురళికృష్ణారెడ్డి వారి శ్రీమతి లక్ష్మీ దుర్గా వారి మనవడు శివాన్స్ ,సబ్బేళ్ళ వీరరాఘవరెడ్డి శ్రీమతి సుజాత(ఎంపిటిసి)దంపతులు వారికుమారుడు హరి పవన్ రెడ్డి,మరియు వారి కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, పాల్గొన్నారు.. అలాగే మరొక దాత కీర్తిశేషులు నల్లమిల్లి శేషారెడ్డి జ్ఞాపకార్థం భార్య సత్యవేణి వారి కుమారుడు సాయిశివారెడ్డి మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సబ్బేళ్ల రామారెడ్డి (గురుస్వామి)మాట్లాడుతు ఈ అన్నదాతలు కు ఆ అయ్యప్పస్వామి వారి కరుణ కటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని వారికి వారి కుటుంబ సభ్యులు కి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే శ్రీ అయ్యప్పస్వామి వారి నూతన ఆలయం నిర్మాణం లో ఉందిఅని భక్తులు కమిటీ వారికి సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధి కి సహకరించాలి అని కోరారు..









## 8న వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మెగా ఉచిత కంటి వైద్య శిబిరం

జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 5.

వాసవి క్లబ్ మాచర్ల చెన్నకేశవ ఆధ్వర్యంలో ఈనెల 8న మెగా ఉచిత నేత్ర శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షా, కార్యదర్శులు ఓరుగంటి చెన్నకేశవరావు, పందిరి నరసింహారావు తెలిపారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ నంద్యాల శాంతిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కంటి విభాగం సహకారంతో క్రీ.శే. ఓరుగంటి పురుషోత్తం ధర్మపత్ని క్రీ.శే. సైదమ్మ జ్ఞాపకార్థం ఈనెల 8న ఆదివారం స్థానిక వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయ ఆవరణలో ఉచిత నేత్ర వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో పాల్గొనే కంటి రోగులకు ఉచితంగా కంటి శుక్లముల ఆపరేషన్లు చేస్తారన్నారు. శిబిరంలో పాల్గొనే రోగులు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, ఆరోగ్యశ్రీ కార్డు, రేషన్ కార్డు తీసుకుని రావాలని కోరారు. కంటిపొర,శుక్ల%శీ%, అడ్వాన్సుడ్ ప్యాకో లేజర్ ఆపరేషన్లు పూర్తిగా ఉచితంగా చేస్తారని క్యాంప్ ఇంచార్జ్, ఆప్రో మెట్రిస్ ఆది తెలిపారు. ఈ సమావేశంలో మేడం నాగేశ్వరావు, ఫాస్ట్ ప్రెసిడెంట్ తిరివీధి వెంకటనాగేశ్వరావు, బచ్చురాజ్ కుమార్, చుండూ రు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుడు ఎజాస్ అహమ్మద్ మృతికి నివాళులర్పించిన వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి

రాయచోటి – జనసముద్రం న్యూస్ డిసెంబర్,5 రాయచోటి పట్టణం కొత్తపల్లె జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు ఎజాస్ అహమ్మద్ భౌతిక కాయాన్ని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. గురువారం కడప నగరంలోని కాగితాలపెంటలోని వారి నివాసంలో ఉంచిన ఉపాధ్యాయుడి బౌతిక కాయాన్ని శ్రీకాంత్ రెడ్డి సందర్శించారు. ఈసందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ ఉపా ధ్యాయ వృత్తికే వన్నెతెచ్చిన ఎజాస్ అహమ్మద్ మృతి సంఘటన దురదృష్టకరం, విచారకరమని ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.అతని మృతి పట్ల సంతాపం తెలిపి, కుటుంభ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.వారి కుటుంబానికి అండగా వుంటామన్నారు.




## ఉపాధ్యాయుడిని చంపడం హేయమైన చర్య

లక్కిరెడ్డి పల్లి రిపోర్టర్ రాయచోటి నియోజకవర్గం జనసముద్రంలన్యూస్ డిసెంబర్ 5

ఉపాధ్యాయ సంఘాలఐక్యవేదిక లక్కిరెడ్డిపల్లిఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక లక్కిరెడ్డిపల్లి ఆధ్వర్యంలో స్థానిక మండల విద్యాశాఖ అధికారి ముందర రాయచోటి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లి నందు సి . ఎస్.యేజీయా స్ అహ్మద్ అయిన ఉపాధ్యాయుడు చనిపోవడం హేయమైన చర్యని ఉపాధ్యాయులకే రక్షణ లేకుండా పోయిన సమాజంలో సమాజం ఎటు పోతుందో తెలియని పరిస్థితి అనీ ఉపాధ్యాయులు భయభ్రాంతులకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతుందని స్వేచ్ఛగా విధులు నిర్వహించే పరిస్థితి లేకుండా పోయే ప్రమాదం ఏర్పడి ఉందని దీనిపైన ప్రభుత్వం స్పందించి కఠినమైన చట్టాలు చేసి ఉపాధ్యాయులు రక్షణ కల్పించే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా ఆ ఉపాధ్యాయ కుటుంబానికి ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక లక్కిరెడ్డిపల్లెపక్షాన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ నివాళులర్పిస్తోంది మరొకరికి ఈ విధంగా జరగకుండా కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం చక్రి నాయక్ దేవళంపల్లి ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల రాజు , జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణమ్మ జిల్లా అధ్యక్షులు ఎం నరసింహులు వైఎస్ ఆర్ టి ఎ నాయకులు శివశంకర్ రెడ్డి ఇతర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు



## మెరుగైన సేవలు అందిస్తాం. ఆర్టీసీ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు వెల్లడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ డిసెంబర్ 5 ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ బోర్డు జోనల్ చైర్మన్గా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత మొదటిసారిగా ఏలూరులోని కొత్త బస్టాండ్ ని పరిశీలించిన ఏపీఎస్ఆర్టీసీ విజయవాడ బోర్డు జోనల్ చైర్మన్ ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడురాష్ట్రంలో ఏపీఎస్ ఆర్టీసీ నుండి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అంతేకాకుండా అన్ని బస్టాండ్ ప్రాంగణాల్లో మౌలిక వసతులు కల్పించే దిశగా ప్రభుత్వం పని చేస్తుందని విజయవాడ జోన్ ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు అన్నారు. ముందుగా ఏలూరులోని కొత్త బస్టాండు లో ప్రయాణికులకు అందుతున్న మౌలిక సదుపాయాల గురించి ప్రజా రవాణా శాఖ అధికారి వరప్రసాద్ తో కలిసి అనంతరం ప్రజా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో ఈరోజు విలేక రుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఏలూరు జిల్లా తో పాటు రాష్ట్ర వ్యాప్తంగా సంక్రాంతి శివరాత్రి తదితర పండుగలకు ఆర్టీసీ బస్సులను పెంచేందుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రజలకు రవాణా సౌకర్యం లో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు చేపడుతున్నామన్నారు. ఏలూరు జిల్లాలోని జంగారెడ్డిగూడెం చింతలపూడి ఏలూరు డిపోల నుండి తిరుమల తిరుపతికి ప్రత్యేక సర్వీసులు నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. అంతేకాకుండా తూర్పుగోదావరిలో ఉన్న వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న విధంగా ప్రత్యేక బస్సులు నడిపేందుకు కృషి చేస్తున్నామన్నారు. అంతేకాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఏపీఎస్ఆర్టీసీలో 16,000 వరకు డ్రైవర్లు కండక్టర్లు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని వాటిని భర్తీ చేసే దిశగా ప్రయత్నాలు జరుగుతు న్నాయ న్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు ఆర్టీసీ పరంగా అందిం చేందుకు ప్రభుత్వంతో చర్చించి మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు.

# యుజిసి నామ్స్ కు పూర్తి భిన్నంగా వివరిస్తున్న అన్నమాచార్య విశ్వవిద్యాలయం గుర్తింపు రద్దు చేయాలి

రాజంపేట – జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్, 5రాజంపేట పట్టణంలో బోయినపల్లి లో అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో టి పి ఓ శ్రీనివాసరావు మరి కొంతమంది విద్యార్థుల దగ్గర ఫోన్ పే గూగుల్ పే ద్వారా డబ్బులు వేయించుకొని విద్యార్థులను నిలువెత్తున మంచేశాయని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా విద్యార్థి సంఘాలు బోయినపల్లి లోనే కళాశాల ఆర్చి వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్షుడు నేతి నాగేశ్వర మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేసుకుంటూ విద్యార్థులు మరణించినప్పటికీ విద్యార్థులు తల్లిదండ్రులు అస్తవ్యవస్థలు పడుతున్నప్పటికీ కళాశాల యాజమాన్యానికి సంబంధం లేని విధంగా వ్యవహరిస్తూ ధన పిశాచి వలె విద్యార్థుల నుంచి కోట్ల రూపాయల వసూలు చేసుకుని మళ్లీ కట్టాలి అని చెప్పేసి విద్యార్థులను వేధిస్తున్నారని వారు వాపోయారు. ట్రైనింగ్ ప్లేస్మెంట్ పేర్లతో విద్యార్థులను దాదాపుగా మూడు కోట్ల రూపాయల వసూలు చేసి కళాశాల యాజమాన్యం ప్లాన్ ప్రకారమే ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీస్ అన్న సస్పెండ్ చేసి తిరిగి విద్యార్థులని డబ్బులు కట్టాలని చెప్పేసి వేధిస్తున్నారని వారు తెలిపారు అంతేకాకుండా సెమిస్టర్ ఫీజులు ఇయర్ ఫీజులు బిల్డింగ్ ఫీజులు ఎగ్జామ్ ఫీజులు స్కిల్ డెవలప్మెంట్ ఫీజులు ఎసిసి ట్రైనింగ్ ఫీజులు యాడికి మాస్టర్ అంటూ వసూలు చేస్తూ ట్రైనింగ్లకు తగినంత అనుభవజ్ఞానులైన ఉపాధ్యాయులు నియమించకుండా కళాశాలలో పనిచేస్తున్నటువంటి వాళ్ళ పర్సనల్ అకౌంట్లు డబ్బులు వేయించుకొని అమౌంట్ విద్యార్థులను ఇబ్బందిలకు గురి చేస్తూ




ఈ ఇబ్బందులన్నీ మానసికంగా విద్యార్థులు భరించలేక గతంలో అనేక ఆత్మహత్యలు కూడా జరిగినటువంటి సంఘటనలు ఉన్నాయని వారు తెలిపారు. ఎస్ఎఫ్ఐ మండల నాయకుడు మదన్ మోహన్ మరియు సతీష్ అభిరామ్ డి ఎస్ యు మండల నాయకులు వెంకట మహేంద్ర,దిలీప్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ఛార్జీల పెంపు పై సిపిఐ పార్టీ ఆందోళన

జనసముద్రంన్యూస్, డిసెంబర్ 5, నరసరావుపేట, పల్నాడు జిల్లా.

విద్యుత్ చార్జీల పెంపు పై ఈనెల 9,10వ తేదీలలో సీపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తున్నట్లు నాయకులు కాసా రాంబాబు రంగయ్య, అంజిరెడ్డి తెలిపారు. గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈనెల 26న సిపిఐ 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతుందన్నారు. రాష్ట్రంలో వ్యతిరేకమైన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని వారు డిమాండ్ చేశారు.



## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి 06/12/2024 శుక్రవారం పర్యటన వివరాలు

జన సముద్రం న్యూస్, డిసెంబర్ 5, మాచర్ల, వెల్దుర్తి.

మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పర్యటన వివరాలు : ఉదయం గం.ఎ 10:30 ని.ఎ అడిగొప్పల గ్రామంలో నిర్వహించనున్న రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి హాజరవుతారు.ఉదయం గం.ఎ 11:30 ని.ఎ నరమాలపాడు గ్రామంలో నిర్వహించనున్న రెవెన్యూ సదస్సు కార్యక్రమానికి హాజరవుతారు.మధ్యాహ్నం గం.ఎ 01:00 ని.ఎ ఒప్పిచర్ల గ్రామంలో పంగులూరి వెంకటేశ్వర్లు గారి ఇంట్లో జరిగే సత్యనారాయణ స్వామి వ్రతం కార్యక్రమానికి హాజరవుతారని ఎమ్మెల్యే కార్యాలయం తెలిపింది.



## ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎజాస్ అహ్మద్ మరణించడం చాలా బాధాకరం

**సుగవాసి ప్రసాద్ బాబు**

**టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి**

**టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు**

రాయచోటి – జనసముద్రం డైలీ న్యూస్ డిసెంబర్, 5రాయచోటి పట్టణం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం కొత్తపల్లి జిల్లాపరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు యజాజ్ అహ్మద్ మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఒక మంచి ఉపాధ్యాయుడిని క్రమశిక్షణ గల ఉపాధ్యాయుడిని కోల్పోయామని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి బౌతికకాయానికి నివాళులు అర్పించి, బాధాకరం వ్యక్తం చేసిన ప్రసాద్ బాబు ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని ఆకాంక్షించారు



## బైకు తగిలి వ్యక్తి కి గాయాలు

జనసముద్రంన్యూస్, మాచర్ల, డిసెంబర్ 5.

బైకు తగిలి వ్యక్తి కి గాయాలైన సంఘటన మాచర్ల పట్టణంలో గురువారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే.. కె.మోహనరావు అనే వ్యక్తి మాచర్ల లోని ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న వివాహ కార్యక్రమానికి రావటం జరిగింది. ఈ క్రమంలో మాచర్ల పట్టణానికి చెందిన యువకుడు బైక్ మీద వెళుతున్న మోహన్ రావు నీ వారి బైక్ తో ఢీ కొట్టడంతో ఆయన కుడి కాలు, చేయి కి స్వల్ప గాయాలయ్యాయి. ఈ సంఘటన పై విచారించి వారి పై చర్యలు తీసుకోవాలని అతను స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.



## 6 నుంచి 8 వరకు రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు

కాశీ నగరం అప్పారావు సర్కిల్ జన సముద్రం న్యూస్ డిసెంబర్ 0 5 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా భూ వివాదాల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులునేటి నుండినుంచి రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ గ్రామ సభలు :స్పీకర్ అయ్యన్నపాత్రుడు.గ్రామస్థాయిలో భూతగాదాలు, రీ సర్వే అవకతవకలకు పరిష్కారాలు. ఎమ్మార్వోతో పాటు ఆర్ఐ , వీఆర్ఓ , మండల సర్వేయర్, అధికారులు పాల్గొంటారు. ప్రతి మండలానికి డిప్యూటీ కలెక్టర్ పర్యవేక్షణాధికారిగా వ్యవహరిస్తారు.గ్రామ సభల ద్వారా భూ సమస్యలుపరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు 45. రోజుల్లో భూ సమస్యల పరిష్కారం ఉంటుందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు



## నవ దంపతులను ఆశీర్వదించిన గుంతకల్ ఎమ్మెల్యే

జనసముద్రం న్యూస్ డిసెంబర్ 05 ( పామిడి రూరల్ )

పామిడి మండలం సొరకాయలపేట గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు దొడ్లో రామాంజినేయులు గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం గారిని వారి ఇంట్లో జరిగిన వివాహానికి ఆహ్వానించడం జరిగింది, కొన్ని అనివార్య కారణాల వల్ల హాజరు కాలేకపోయిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆయన తనయుడు,పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ గురువారం రోజున సొరకాయల పేట గ్రామానికి వెళ్లి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమం లో పామిడి మండల మరియు పట్టణ టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా ఆయ్యప్ప స్వామి గుడి లో పడిపూజ కార్యక్రమం

జనసముద్రం డిసెంబర్ 05 ( పామిడి ) స్థానిక పామిడి మండలం బైపాస్ రోడ్డు నందు ఉన్న అయ్యప్ప స్వామి గుడిలో లో తాడిపత్రి ఇమంబీ గురువారం నాడు ప్రసాద్ గురు స్వామి ఆయ్యప్ప స్వాముల ఆధ్వర్యంలో పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా భక్తితో అయ్యప్ప స్వామి మాల ధరించిన భక్తులు శివమాల ధరించిన భక్తులు ఆంజనేయస్వామి మాల ధరించిన భక్తులు భవాని మాల ధరించిన అమ్మలు ఘనంగా పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి గణపతిపూజ, అర్చన, పంచామృతాభిషేకం సుబ్రహ్మణ్యం స్వామి అమ్మవారి అభిషేకం వంటి పూజా కార్యక్రమంలో కన్నె స్వాములు, మణికంఠ స్వాములు, ఆటపాటలతో కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమనికి అన్నదానం దాతగా తాడి పత్రి ఇమాంబి, కుమారులు.మహమ్మద్ రఫీ , సుల్తాన్ భాష, దాదా కలందర్ ఆధ్వర్యం లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ పడిపూజ కార్యక్ర´మాన్ని భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## క్రైస్తవ సోదర, సోదరీమణులకు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన యాగంటి మల్లికార్జున రావు.

జనసముద్రం న్యూస్, మాచర్ల డిసెంబర్ 5.

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం లోని క్రైస్తవ సోదరులకు, సోదరీమణులకు మాచర్ల టీడీపీ సీనియర్ నాయకులు, మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ డిసెంబర్ నెల 15వ తేదీన మాచర్ల పట్టణంలోని మానుకొండ కళ్యాణ మండపంలో మెస్సియా పాస్టర్స్ ఆధ్వర్యంలో సాయంత్రం 5గం.లకు సెమీ క్రిస్మస్ వేడుకలు జరుగుతాయి. కావున ఈ కార్యక్రమంలో నియోజకవర్గం లోని ప్రజలు, క్రైస్తవ సోదర సోదరీమణులు, దేవుడి బిడ్డలు పాల్గొని ఆ ఏసుక్రీస్తు దీవెనలు, ఆశీర్వాదాలు పొందాలని కోరుతూ మరొక్కసారి సెమీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.



## శ్రీశైలం దేవస్థానం ఈవో గా ఎం. శ్రీనివాసరావు

జనసముద్రంన్యూస్, శ్రీశైలం, డిసెంబర్ 5శ్రీశైలం దేవస్థానం నూతన ఈవోగా డిప్యూటీ కలెక్టర్ ఎం.శ్రీనివాసరావు నియామకం గురువారం జరిగింది. ఏడాది కాలం డిప్యూటేషన్ పై శ్రీశైలం ఈవోగా రాష్ట్ర ప్రభుత్వం ఈయనను నియమించింది.




## మాదిగ కులంపై దురుసుగా మాట్లాడిన ఇరువురి పై ఎస్సీ, ఎస్ టి, అట్రాసిటి కేసు నమోదు చేయాలి: మాచర్ల రూబెన్.

**రూరల్ సీఐ కి వినతిపత్రం అందజేసిన ఎమ్మార్పీఎస్ నాయకులు.**

జనసముద్రం న్యూస్ మాచర్ల డిసెంబర్ 5. మాచర్ల పట్టణంలోని, మాచర్ల నియోజిక వర్గ ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకులు మాచర్ల చిన విజయకుమార్ (రూబేన్) గురువారం రోజు మాచర్ల రూరల్ సీఐ కి మాదిగ కులం పై దురుసుగా మాట్లాడిన ఇరువురిపై కేసు నమోదు చేయాలని వినతి పత్రం అందజేశారు .మాచర్ల మండలంలో తాళ్లపల్లి గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న యేసురాజు మాదిగ కులం వాడనుకొని, చెప్పులు శుభ్రం చేయాలని అంటూ, మాదిగ కులాన్ని కించపరుస్తూ మాట్లాడిన అవుల వెంకట్రామయ్య పై ఎస్సి, ఎస్ టి, అట్రాసిటి కేసు నమోదు చేయాలని, అదే విధంగా యేసురాజు, యాదవ కులానికి చెందినవాడై, మాదిగ కులం గురించి తక్కువగా మాట్లాడిన యేసురాజు పైనా, ఎస్సి, ఎస్ టి అట్రాసిటి కేసు నమోదు చేయాలని సీఐ కి వినతిపత్రం అందజేశారు..మాదిగ కులాన్ని కించపరిచే విధంగా మాట్లాడుకోవడం చాలా బాధాకరమైన విషయం. ఇట్లాంటి కుల వివక్షత చూపించే వారిపై తక్షణమే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఆక్ట్ నమోదు చేయాలని, మంగళవారం లోపు కేసు కట్టకపోతే, రాష్ట్ర రాస్తారోకు చేపడతామని, రిలే నిరాహార దీక్ష చేపడతామని ఎమ్మార్పీఎస్ నాయకులు చిన విజయకుమార్ (రూబేన్) తెలిపారు.

## చాకలి ఐలమ్మ విగ్రహానికి పర్మిషన్ కి గ్రామపంచాయతీ కార్యదర్శి, స్పెషల్ ఆఫీసర్ మొండి చెయ్యి.



జన సముద్రం న్యూస్ (డోర్నకల్ డివిజన్)కురవి మండలంలోని తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి గత ఐదు నెలల క్రితం విగ్రహ కోసం భూమి కేటాయింపు కోసం సంబంధిత గ్రామపంచాయతీ కార్యదర్శి లాగే మండల రెవెన్యూ కార్యాలయం నందు దరఖాస్తు ఇవ్వగా గ్రామపంచాయతీ కార్యదర్శి ఎలాంటి చర్యలు తీసుకోలేదు ఎప్పుడు ఇస్తారు అని అడగగా తిప్పిస్తున్న గ్రామపంచాయతీ కార్యదర్శి అలాగే స్పెషల్ ఆఫీసర్ కూడా పర్మిషన్ ఇవ్వట్లే తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా ప్రభుత్వం నిర్వహిస్తుంది. అలాంటి విగ్రహం కోసం భూమి కేటాయింపులో ఇదే నా అధికారుల నిర్లక్ష్యం, ఎన్ని రోజులని ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరిగిన స్పందించట్లేదు మరి ఇప్పటికైనా స్పందించి అధికారులు విగ్రహం కోసం భూమి కేటాయించాలని అలాగే కమిటీ హాల్ కోసం కూడా భూమి కేటాయించాలని రజక కులస్తులందరూ కోరుతున్నారు. స్పెషల్ ఆఫీసర్ రజక కులస్తుల్ని అనగా తొక్కాలని చూస్తున్నారు ఇంకా దొరల పెత్తనం చేస్తున్నాడు జిల్లా కలెక్టర్ ఇప్పుడైనా స్పందించి పర్మిషన్ ఇవ్వాల్సిందిగా విన్నవించుకుంటున్నాము.



## సమగ్ర శిక్షణ ఉద్యోగుల సమ్మె బాట

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట్ మండలం నవంబర్ 5 మెదక్ జిల్లా

ఈరోజు శంకరంపేట రా మండల విద్యాధికారి శ్రీమతి ఎం పుష్పవేణి గారికి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు వెళ్తున్నామని రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది. సమగ్ర శిక్ష ఉద్యోగుల మండల జాక్ అధ్యక్షుడు ప్రతాప్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని , చనిపోయిన సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఎక్స్గ్రేషియా 10 లక్షల ఇవ్వాలని, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు 180 రోజులు ఇవ్వాలని, ఉద్యోగులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము.అదేవిధంగా గత సంవత్సరం సమ్మె చేస్తున్న కాలంలో ప్రస్తుతం ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి వరంగల్ లో నిరసన దీక్షకు మద్దతు తెలిపి మీ యొక్క సమస్య 100 రోజుల్లో పరిష్కారం చేస్తానని తెలియజేయడం జరిగింది కానీ నేటి వరకు సమగ్ర శిక్ష ఉద్యోగుల యొక్క సమస్యలు పరిష్కరించడం జరగలేదు కావున సమగ్ర శిక్ష ఉద్యోగులు రాష్ట్రవ్యాప్తంగా 10-12-2024 నుండి నిరవధిక సమ్మెకు వెళు న్నామని గౌరవ ఎంఈఓ గారికి తెలియజేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో సి ఆర్ పి లు సందీప్ ఆంజనేయులు, కేజీబీవీ సిబ్బంది కవిత, ఎంఐఎస్ కోఆర్డినేటార్ అమృతరాణి డాటా ఎంట్రీ ఆపరేటర్ దామోదర్ మెసెంజర్ లక్ష్మీ గారు తదితరులు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రం నిర్వాహకుడిపై చర్యలు తీసుకోవాలి

జనసముద్రం న్యూస్ చిన్న శంకరంపేట్ మండలం నవంబర్ 5 మెదక్ జిల్లా:

చిన్నశంకరంపేట మండలం దరిపల్లిలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని చందంపేట సహకార సంఘం వారు నిర్వహిస్తున్నారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకుడు కిష్టారెడ్డి సీరియల్ లో ఉన్న వారిని వదిలేసి తనకు తెలిసిన వారి వడ్లను తూకం చేస్తున్నారని రైతులు తెలిపారు. ఇది సరైన పద్ధతి కాదని రైతు సుధాకర్ నిర్వాహకుడిని నిలదీశాడు. దీంతో కిష్టారెడ్డి సుధాకర్ను ఇష్టానుసారంగా తిడుతూ మెడపై చేతివేసి నెట్టేశాడు. కిష్టారెడ్డి పై చర్యలు తీసుకోవాలని చిన్న శంకరంపేట పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సుధాకర్ తెలిపారు. జిల్లా పాలనాధికారి దృష్టికి తీసుకెళ్తానని, సహకార సంఘం అండదండలతోనే ఈ దాడులు జరుగుతున్నాయని, చైర్మన్ సీఈఓ ల దృష్టికి తీసుకెళ్లిన వారు పట్టించుకోలేదని అన్నారు.

## రైళ్లలో జనరల్ బోగీల పెంపు నిర్ణయం అభినందనీయం- సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ పరికిపండ్ల అశోక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 5మహబూబాబాద్ జిల్లాలో ప్రధానమంత్రి కి జనరల్ బోగీల పెంపుకై దేశవ్యాప్త 40 లక్షల ఉత్తరాల చేరికలి ప్రతి ఎక్స్ప్రెస్ రైలుకు నాలుగు సాధారణ బోగీలు రైల్లలో జనరల్ బోగీలు పెంచాలని కేంద్రం నిర్ణయం తీసుకోవడం- దక్షిణ మధ్య రైల్వే సికింద్రాబాద్ డివిజన్ నుంచి ధ్రువీకరణ పత్రం అభినందనీయమని, గత సంవత్సర కాలంగా రైల్వే జనరల్ బోగీల సాధన సమితి ఆధ్వర్యంలో భారతదేశ వ్యాప్తంగా ప్రధానమంత్రి కి జనరల్ బోగీలను పెంచాలనే ఆకాంక్షతో కోటి ఉత్తరాల కార్యక్రమాన్ని మొదలుపెట్టి దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజల నుంచి సుమారు నలభై లక్షల ఉత్తరాలు చేరినట్లు సమాచారం ఉందని, దేశవ్యాప్తంగా ఉత్తరాలు రాసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జనరల్ బోగీల సాధన సమితి జాతీయ కన్వీనర్ డాక్టర్ అశోక్ ప్రకటనలో తెలిపారు. దేశవ్యాప్తంగా 370 రైళ్లలో 1000 సాధారణ భోగీలను పెంచుతున్నట్లు, తద్వారా లక్ష మంది సాధారణ ప్రజలు ప్రయాణించే వీలుంటుందని, అదేవిధంగా దక్షిణ మధ్య రైల్వే విషయానికొస్తే 40 రైళ్లకు 146 భోగీలను పెంచుతున్నట్లు, మొదటి విడతగా ప్రస్తుతం 19 రైళ్లలో మొత్తం 66 భోగీలను పెంచుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్, ధృవపత్రం 677/4-12-24 ద్వారా తెలిపారు.



## పాఠశాల విద్యార్థులకు బ్యాగుల అందజేత

జనసముద్రం న్యూస్ జైపూర్: జైపూర్ మండలంలోని టేకుమట్ల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల లో విద్యను అభ్యసిస్తున్న బాల బాలికలకు ఇన్ఫోసిస్ స్వచ్ఛంద సంస్థ వారు గురువారం రోజున పాఠశాల ఆవరణలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు అందజేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమారాణి మాట్లాడుతూ ఇన్ఫోసిస్ స్వచ్ఛంద సంస్థలో పనిచేస్తున్న వంశీ ఆదిత్య కృష్ణ చౌరవతో రుద్రభట్ల శ్రీనివాస్ లక్కాకుల సురేందర్ రావు సహకారంతో పాఠశాల విద్యార్థులకు బ్యాగుల అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్ పై భగ్గుమన్న హుజురాబాద్

**తెలంగాణలో నియంత పాలన నడుస్తోంది**

**ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, హరీష్ రావు ను వెంటనే విడుదల చేయాలి**



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి)

హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టుతో హుజురాబాద్ నియోజకవర్గం ఒక్కసారిగా భగ్గుమంది. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు జగదీశ్ రెడ్డి లతోపాటు టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నాయకులను అక్రమ అరెస్టులను నిరసిస్తూ హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట కేంద్రంగా టిఆర్ఎస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. దీంతో పోలీసులు వారిని నివారించే ప్రయత్నం చేశారు. అనంతరం టిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియంత పాలన నడుస్తుందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, జమ్మికుంట, హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్లు తక్కలపల్లి రాజేశ్వరరావు, గండె రాధిక శ్రీనివాస్ లు ఆరోపించారు. గురువారం హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సిద్దిపేట ఎమ్మెల్యే మాజీ మంత్రి హరీష్ రావు, జగదీష్ రెడ్డి లను అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ ఆయన మాట్లాడారు. తన ఫోన్ టాపింగ్ జరుగుతుందంటూ పిటిషన్ ఇవ్వడానికి బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ కు వెళ్లిన కౌశిక్ రెడ్డి ఫిర్యాదు తీసుకోకుండా తిరిగి అతనిపైనే కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించే గొంతుకలైన కౌశిక్ రెడ్డి, హరీష్ రావు లను అరెస్టు చేసి గొంతు నొక్కి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రేవంత్ రెడ్డి తీరును ప్రజలంతా గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా గుణపాఠం చెబుతారన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలును పక్కకు పెట్టి ఆరు గ్యారంటీల అమలు కోసం పోరాడుతున్న నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. తక్షణమే అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. వేరువేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో



హుజురాబాద్ నియోజకవర్గం లోని పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అరెస్ట్ హేయమైన చర్య ప్రజాస్వామ్యంలో అరెస్టులు సరికాదు హుజురాబాద్ మున్సిపల్ చైర్మన్ గందే రాధిక శ్రీనివాస్ హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిని హైదరాబాదులో తన నివాసంలో పోలీసులు అరెస్టు చేయడం హేయమైన చర్య అని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గందెరాధిక -శ్రీనివాస్ అన్నారు. తన ఫోన్ టాపింగ్ చేస్తున్నారని బంజారా హిల్స్ ఏసిపి అనుమతి తోనే ఫిర్యాదు చేయడానికి ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పోలీస్ స్టేషన్ కి వెళ్లారని అన్నారు. పోలీస్ స్టేషన్ కి కంప్లైంట్ ఇయ్యడానికి వెళ్తే విధులకు ఆటంకం కలిగించారని సిఐ ఫిర్యాదు చేయడం పోలీసుల విజ్ఞతికే వదిలేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే ఇంటి సరళిలో 100 మంది పోలీసులు పెట్టి ఇంట్లో చొరబడి అరెస్టు చేయడం ఏంటని ప్రశ్నించారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదన్నారు. ఎప్పటి కప్పుడు ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పోరాడుతామని వారు తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు పోరాడుతూ ప్రజా పక్షాన ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ప్రతాప్ తిరుమల్ రెడ్డి అపరాజ ముత్యం రాజు మక్కపల్లి కుమారస్వామి బిఆర్ఎస్వి నాయకులు విడపు అనురాగ్ శివసాయి గాలి సాయి అనుదీప్ విజయ్ పాల్గొన్నారు

# ప్రజాస్వామ్య పద్ధతిలో కాంగ్రెస్ ఎన్నికలు

**పార్టీ కొరకు కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు ఉంటుంది.**

**వచ్చే స్థానిక ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి.**

**హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్**

(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి) హుజురాబాద్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గా హుజురాబాద్ మండలం కనుకుల గిద్దె గ్రామానికి చెందిన చల్లూరి రాహల్ భారీ మెజార్టీతో గెలవడంతో గురువారం రోజు హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వొడితల ప్రణవ్ రాహుల్ తిప్పారపు సంపత్,ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. హుజురాబాద్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్ష పదవికి 28 మంది అభ్యర్థులు పోటీ పడగా చల్లూరి రాహుల్ భారీ మెజార్టీతో గెలిన రాహుల్ కు వొడితల ప్రణవ్ అభినందించారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి రానున్న స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎవరి పైరవులు, సిఫార్సు లేకుండా పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతిలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు జరిగాయని దీనికి నిదర్శనమే ఎన్నికలతో రుజువైందని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీస్ రాష్ట్ర ఇంచార్జ్ తిప్పారపు సంపత్,మాజీ మండల అధ్యక్షులు కొలువురి కిరణ్, తదితరులు పాల్గొన్నారు



# ఆటో కార్మికులకు జీవన భృతి ఇవ్వాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 5మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిసెంబర్ 7న తెలంగాణ రాష్ట్ర వ్యాప్త ఆటోల బందును జయప్రదం చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఆటో జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా బయ్యారం మండల కేంద్రంలో కార్మిక సంఘాల టి యు సి ఐ సి ఐ టి యు ఏఐటియు సంఘాల ఆధ్వర్యంలో ఆటో కార్మికులతో గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమం నుదేశించి టి యు సి ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బిల్లా కంటి సూర్యం సిఐటియు మండల కన్వీనర్ లివల్లాల వెంకన్న ఏఐటియుసి మండల కన్వీనర్ సారిక శ్రీను మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు అమలుకై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 7.12. 2024న ఒక్కరోజు రాష్ట్ర బందును విజయవంతం చేయాలని చలో హైదరాబాద్ కు వేలాదిగా కార్మికులు తరలిరావాలని జాయింట్ యాక్షన్ కమిటీ( జేఏసీ ) పిలుపునివ్వడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఆటో కార్మికులకు సంవత్సరానికి 15000 ఇస్తానని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదని అన్నారు వెంటనే జీవనభృతిని అమలు చేయాలని డిమాండ్ చేశారు ఆటో రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆటో లకు థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని యాక్సిడెంట్ బీమాను 10 లక్షలకు పెంచి సాధారణ మరణాలకు కూడా వర్తింపజేయాలని 50 సంవత్సరాల నిండిన ప్రతి ఆటో డ్రైవర్ కు వృద్ధాప్య పింఛన్ మంజూరు చేయాలని ఓలా దిబ్బర్ రాపిడ్డోలను నిషేధించి ప్రభుత్వమే ఒక నూతన యాప్ ని తీసుకురావాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలో భాగంగా తెలంగాణలో మహిళలందరికీ ఉచిత



బస్సు సౌకర్యం కల్పించడం ద్వారా ఆటోలు నడిచే పరిస్థితి లేక ఆటో డ్రైవర్లు చాలా దీన పరిస్థితిలో ఆటోల కిస్తీలు కట్టుకోలేక కుటుంబాలు పోషించలేక కార్మికులు నడి బజారున పడి ఉన్నారని ఆటో డ్రైవర్లు అందరూ కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని మంచి పరిపాలన అందాలని అందరికీ మంచి సదుపాయాలు ఉండాలని ఆశించి ఓట్లు వేస్తే ఉచిత ప్రయాణం పెట్టి మా పొట్టలు కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా ఆటో డ్రైవర్లకు జీవనభృతి కింద 15 వేల రూపాయలు ఇవ్వాలని వారి సమస్యలు పరిష్కరించాలని కార్మిక సంఘాల నాయకులు ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో రాబోయే కాలంలో ఆటో జేఏసీ నాయకత్వంలో ఆటో కార్మికుల తో పెద్ద ఎత్తున ఉద్యమాలతో చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్కే యాకూబ్ నిమ్మల వీరన్న ,బాబు సింగ్ నల్లభూతు వెంకన్న నాగేశ్వరరావు, శ్రీను సాయి, సుబ్బు చిన్నం నవీన్ తదితరులు పాల్గొన్నారు

# ఇంజనీరింగ్ 2024 2025 మొదటి సంవత్సరం విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుక

మహబూబాబాద్, జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ డిసెంబర్.5

మహబూబాబాద్ పట్టణంలోని జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ కాలేజ్ ప్రిన్సిపాల్ అధ్యక్షతన ఇంజనీరింగ్ 2024 - 2025 మొదటి సంవత్సరం విద్యార్థుల ఫ్రెషర్స్ డే వేడుక నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులను ఉద్దేశించి మార్గ నిర్దేశం చేశారు. పాలేరు జేఎన్టీయూ కళాశాలకు ఏవిధంగానైతే నిధులను సమకూర్చారో అదే విధంగా మహబూబాబాద్ జేఎన్టీయూ కళాశాలకి నిధులను మరియు భూమిని మౌలిక సదుపాయాల కొరకు డాక్టర్ మురళి నాయక్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించడానికి తన వంతు సహాయం చేస్తానని తెలియజేశారు. జెఎన్టియుహెచ్ నోడల్ ఆఫీసర్ %డ% యూనివర్సిటీ డి.ఈ ప్రొఫెసర్ ఏ. అరుణకుమారి మాట్లాడుతూ ఉన్నత విద్యా అవకాశాల గురించి మరియు ఉన్నత శిఖరాలని విద్యార్థులు అధిరోహించడానికి వారి యొక్క ప్రణాళికని రచించుకొని దానికి తగ్గట్టుగా శ్రమించాలని విద్యార్థులకు సూచించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. బలరాం నాయక్ మాట్లాడుతూ విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు కోసం శ్రమించి బాగా చదువుకొని తమ తల్లిదండ్రులకు మరియు కళాశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమానికి ఇంజ నీరింగ్ రెండవ మరియు మొదటి సంవత్సరం విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు కళాశాల



టీచింగ్ స్టాఫ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# అంగన్వాడీ పూర్వ ప్రాథమిక పాఠశాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు డా.మురళి నాయక్





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 5
మహబూబాబాద్ జిల్లా గూడూరు మండల కేంద్రంలో గోవిందపురం గ్రామంలోని అంగన్వాడీ పూర్వ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించి పిల్లలకు యూనిఫామ్ పంపిణీ కార్యక్రమంలోమహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు భోజనం, గుడ్డు, మురుకులు,గర్భిణులు,బాలింతలకు పౌష్టికాహారంతోపాటు పాలు, గుడ్డు అందించాలని తెలియజేశారు. మాతా, శిశు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ప్రజా ప్రభుత్వం చిన్నారులు అంగన్వాడీ కేంద్రాల్లో ఆడుతూ పాడుతూ నీతి కథలు వింటూ పాఠాలు నేర్పించి మూస విధానంతో కొనసాగే బోధనకు స్వస్తి పలుకుతూ చిన్నారుల్లో ఆలోచనలు రేకెత్తిస్తూ, మేధోశక్తిని పెంచేందుకు కృషి చేయాలని కోరారు
ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షులు, మండల అధ్యక్షులు,సీనియర్ నాయకులు,మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలు,యువజననాయకులు అధికారులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## సాయిధరైతంగా పోరాట యోధుడికి ఘనంగా నివాళులు

### సిపిఎం పార్టీ మండల కమిటీ పక్షాన మల్లు వెంకట నరసింహారెడ్డి 20వ వర్ధంతి

(జనసముద్రం న్యూస్ మునగాల ప్రతినిధి )
మునగాల:- వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ మల్లు వెంకట నరసింహారెడ్డి 20 వర్ధంతి సందర్భంగా సిపిఎం పార్టీ మునగాల మండల కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.
గురువారం ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి, బచ్చలకూర స్వరాజ్యం,షేక్ సైదా పాల్గొనిమాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో నైజాం పాలనలో కనీస హక్కులు లేవని ప్రాణాలకు రక్షణ లేదని తెలంగాణలో కొనసాగుతున్న ఫ్యూడల్ రాచరిక పాలన, సాంఘిక ఆర్థిక దోపిడీ కొనసాగుతున్న రోజులలో కామ్రేడ్ మల్లు వెంకట నరసింహారెడ్డి నైజాం పాలనకు వ్యతిరేకంగా అన్యాయాన్ని ఎదిరించే తత్వం అరాచకాలను ఎదుర్కొన లక్ష్యంతో బాల్యం నుండె విద్యార్థి దశ నుండి పోరాటం ఎంచుకున్న



మహా నాయకుడు మల్లు వెంకట నరసింహారెడ్డి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు మండవ వెంకటాద్రి, నాయకులు షేక్ ఖాజాబీ, బచ్చలకూర మంగమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు

## వివాహ వేడుకకు హాజరైన గోలి నరేందర్ రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా
డిసెంబర్.05,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ వాస్తవ్యులు పిఎసిఎస్ డైరెక్టర్ పంజాల సతయ్య గౌడ్ మనమడు సాయి రాము గౌడ్ - నందిని ల వివాహ వేడుక ఎస్బి ఫంక్షన్ హాల్ చీకటిమామిడి,బొమ్మల రామారం(మం)యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించగా,వారి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించిన బీబీనగర్ మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్,మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు పంజాల లాలయ్య గౌడ్,పాలకూర వెంకటేష్,పంజాల గణేష్ గౌడ్,కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసిన కల్వకుంట్ల కవిత దుస్తులు పంపిణీ చేసిన రవీందర్ యాదవ్





శేరిలింగంపల్లి డిసెంబర్ 5 జనసముద్రం న్యూస్
డిసెంబర్ 3 ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అనంతరం రవీందర్ యాదవ్ దుస్తులు పంపిణీ చేశారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ దివ్యాంగుల సమైక్య సంఘం అధ్యక్షులు మేకల అశోక్ కుమార్ ముదిరాజ్ ఫకీర్ వెంకటరమణ హబీబ్ మధు ఊర్మిళ లింగమ్మ నాగమణి మన్యం సాగరం రవీందర్ రెడ్డి రషీద్ ప్రవీణ్ కుమార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## భాదిత కుటుంబాలను పరామర్శించి భరోసా అందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):
చొప్పదండి పట్టణంలో నిరుపేద కుటుంబానికి చెందిన పందిళ్ళ రాజయ్య మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. చాకుంట గ్రామానికి చెందిన గాలిపెల్లి భక్కయ్య ఆనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ ఛైర్మన్ కొత్తూరు మహేష్, పురం రాజేశం, గుర్రం రమేష్ గౌడ్ నాయకులు పాల్గొన్నారు.



# బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం... లాయర్స్ ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ , న్యాయవాది నర్రి స్వామిలి

చౌటుప్పల్ జనసముద్రం న్యూస్ డిసెంబర్ 5
రాష్ట్రవ్యాప్తంగా వివిధ న్యాయవాద సంఘాలు బార్ అసోసియేషన్స్ నిర్వహించిన ర్యాలీలలో హిందువుల సంఘీభావ సమావేశాలలో హైదరాబాదులోని హైకోర్టు నాంపల్లి క్రిమినల్ కోర్ట్ రంగారెడ్డి కోర్ట్ ఆవరణలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎంపీ అభ్యర్థి చౌటుప్పల్ బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి పాల్గొని మాట్లాడుతూ మన భారతదేశానికి ప్రక్కనే ఉన్న బంగ్లాదేశ్లో రిజర్వేషన్ల ఉద్యమం నెపంతో అనేక




మందిని హింసలకు గురి చేస్తూ చంపటం అనేది చాలాదుర్మార్గం అందులో ముఖ్యంగా హిందువులను హిందూ సాధువులని ధర్మ ప్రచారకర్తలను ఇస్కాన్ సన్యాసులనుటార్గెట్చేస్తూమహిళలను మానభంగాలు చేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్న వ్యక్తులందరి పైన చర్యలు తీసుకోవాలని మా లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ తరఫున డిమాండ్ చేస్తున్నాము అదేవిధంగా హిందువులపై జరుగుతున్నటువంటి దాడులనుతీవ్రంగాఖండిస్తున్నాం అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయవాదులు నాగుల శ్రీనివాస్ యాదవ్ భీమ్రావు పద్మారావు నాంపల్లి క్రిమినల్ బార అసోసియేషన్ అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, బాలరాజ్ గౌడ్, కరికే మల్లేష్ రామాంజనేయులు, చింతల్ కృష్ణ భూపాల్ రాజు, రంగారెడ్డి కోర్టు న్యాయవాదులు గౌరీశం,ప్రదీప్ కుమార్ నరేష్ వినోద్ కుమార్ విజయ్ ,అనేకమంది న్యాయవాదులు పాల్గొన్నారు

## సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

చౌటుప్పల్ జనసముద్రం న్యూస్ డిసెంబర్ 5
చౌటుప్పల్ మండలంలోని పంతంగి గ్రామంలో సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సహస్ర ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ రాష్ట్ర హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చినుకని శివప్రసాద్ జన్మదినం సందర్భంగా గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరమును ఏర్పాటు చేశారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ డివిజన్ ఆర్డిఓ శేఖర్ రెడ్డి, చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి ఉచిత కంటి శిబిరాన్ని హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ... ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం సంతోషకరమైన విషయం అని తెలంగాణ రాష్ట్ర హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చినుకని శివప్రసాద్ సేవలు వినియోగించుకోవాలని వారు చేస్తున్నటువంటి వైద్య సదుపాయాలు, సామాజిక కార్యక్రమాలు ప్రజలు ఉపయోగించుకోవాలని వారికి ఈ సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.





చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ఎంతోమంది వైద్యులు ఉన్నప్పటికీ సేవా దృక్పథంతో కొద్ది మందిలో ఒకరు డాక్టర్ చినుకుని శివప్రసాద్ అని తెలిపారు. సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివప్రసాద్ మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాల క్రితం సామాజిక కార్యక్రమాలు పేదలకు సాయం అందించాలని ఉద్దేశంతోటి సహస్ర ఫౌండేషన్ ఏర్పాటు చేయడం జరిగినదని తెలిపారు.గతంలోనూఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి జనాలకు పేదలకు దగ్గరవుతామని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మిషన్ గ్రీన్ ఇండియాలో భాగంగా మొక్కలు నాటరు. ఉచిత కంటి వైద్య శిబిరంలో సుమారు 300 మంది ఉచితంగా కంటి పరీక్షలను చేశారు.ఈ కార్యక్రమంలో కంటి నిపుణులు పి నాగరాణి శ్రీనివాస్,డాక్టర్ మహేష్, చింతల శ్రీకాంత్, బాతరాజు ఆగయ్య, చినుకని మల్లేష్, చినుకనియువరాజు,సత్యం, సంజీవ, వామనమూర్తి, సంజీవరెడ్డి, అశోక్, సైదులు, యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## భారీ మెజార్టీతో గెలిపించిన ప్రతి యువతకు ఓటర్ కు ధన్యవాదాలు

### ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు - సర్దార్ నాయక్

జనసముద్రం న్యూస్ గాంధారి డిసెంబర్ 5
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు నాపై మీ నమ్మకంతో నన్ను భారీ మెజార్టీ తో గెలిపించిన ప్రతి యువతకి, ప్రతి ఓటర్ కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు, మీ ఆశీస్సులతోనే ఈ విజయం సాధించాను, కుటుంబం లాంటి మీ అందరి మద్దతు నాకు బలాన్ని ఇచ్చింది, ఈ గెలుపు మీ అందరికీ ఆత్మీయంగా అంకితం మీ ఆశయాలు, ఆకాంక్షలు నెరవేర్చడం అద్వేయం మీ సర్దార్ నాయక్ ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తనపై నమ్మకంతో భారీ మెజార్టీతో గెలిపించిన ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సర్దార్ నాయక్. అంతేకాకుండా ప్రతి ఒక్క సమస్యనుఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి



ముందుంటారని అంతేకాకుండా ఏదైనా సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారుయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు - సర్దార్ నాయక్
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు నాపై మీ నమ్మకంతో నన్ను భారీ మెజార్టీ తో గెలిపించిన ప్రతి యువతకి, ప్రతి ఓటర్ కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు, మీ ఆశీస్సులతోనే ఈ విజయం సాధించాను, కుటుంబం లాంటి మీ అందరి మద్దతు నాకు బలాన్ని ఇచ్చింది, ఈ గెలుపు మీ అందరికీ ఆత్మీయంగా అంకితం మీ ఆశయాలు, ఆకాంక్షలు నెరవేర్చడం అద్వేయం మీ సర్దార్ నాయక్ ఈ సందర్భంగా ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తనపై నమ్మకంతో భారీ మెజార్టీతో గెలిపించిన ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ అధ్యక్షులు సర్దార్ నాయక్. అంతేకాకుండా ప్రతి ఒక్క సమస్యనుఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ముందుంటారని అంతేకాకుండా ఏదైనా సమస్య ఉంటేనాదృష్టికి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు




# ఎన్నికైన కాంగ్రెస్ నాయకులను సత్కరించిన: అఫ్జల్ ఖాన్, ముజీబ్

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా
జనసముద్రం న్యూస్ 05: ప్రతినిధి
గురువారం శామీర్ పేట్ లో ఎన్నికైన కాంగ్రెస్ నాయకులను సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్, హజ్ కమిటీ మెంబర్ మహ్మద్ ముజీబుద్దీన్ లు ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గా ఇమ్రాన్, ప్రదాన కార్యదర్శి గా సమీర్ ఎన్నిక కాగా వారిని అఫ్జల్ ఖాన్,ముజీబ్ లు పూల మాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్, ముజీబుద్దీన్ లు మాట్లాడుతు పార్టీ కి అన్ని విదాల సహాయకారి గా ఉండాలని, ప్రతి పక్షాల కుట్రలను తిప్పి కొట్టాలని కోరారు. ప్రజల కోసం అహర్నిశలు శ్రమించి కష్టపడి పనిచేసే నాయకులకు



మంచి భవిష్యత్తు కాంగ్రెస్ ప్రభుత్వం లో నే ఉంటుందని, అనతి కాలంలోనే సిఎం రేవంత్ రెడ్డి, రుజువు చేశారని అఫ్జల్ ఖాన్, ముజీబుద్దీన్ లు విలేకరులతో మాట్లాడుతు అన్నారు .



ఈ కార్యక్రమంలో అఫ్జల్ ఖాన్, ముజీబుద్దీన్ ల తో పాటు నాయకులు మహ్మద్ ఫారూఖ్, అజీం, తయ్యబ్, ఫర్హాన్, ఇస్మాయిల్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి) ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం (3-12-2024 ) పురస్కరించుకొని తేదీ 5-12-2024 గురువారం రోజున హుజురాబాద్ మండలంలోని భవిత కేంద్రం నందు ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా దివ్యాంగ విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించడం జరిగినది.అనంతరం బహుమతి ప్రధానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ అధ్యక్షత వహించడం జరిగింది. దివ్యాంగ విద్యార్థుల ఉద్దేశించి వారు మాట్లాడడం జరిగింది .దివ్యాంగులు అంటే బలహీనులు కారు విభిన్న సామర్థ్యాలు కలిగి ఉన్నవారు అని, విద్యా ఉద్యోగ అవకాశాలు, ప్రభుత్వ పథకాలు గురించి వివరించారు. స్ఫూర్తి వంతులైన దివ్యాంగులను ఉదాహరించారు.ఈ కార్యక్రమంలో గౌట్ హైస్కూల్ హెచ్ఎం దేవారం మేరీ శోభారాణి, బాయ్స్ హై స్కూల్ హెచ్ఎం సమిరెడ్డి, యుపిఎస్ హుజరాబాద్ నీలం సంపత్ కుమార్, గౌట్ ప్రైమరీ స్కూల్ హెచ్ఎం శనిగరపు మేఘన, ఐ ఆర్ పి దిడ్డి జ్యోతి, స్పెషల్ టీచర్స్ రావుల స్వాతి,సదయ్య, సీఆర్పీలు మాదం రవిబాబు, గుండా రాజిరెడ్డి,సీ సీ ఓ మధు, దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఇతరులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా జరుపుల లక్ష్మి-తిరుపతి



జనసముద్రం న్యూస్ డిసెంబర్ 05 : డిండి :- యువజన కాంగ్రెస్ ఎలక్షన్స్ లో భాగంగా బుధవారం వెలువడిన ఫలితాలలో నల్లగొండ జిల్లా మండల పరిధిలోని ప్రతాప్ నగర్ గ్రామానికి చెందిన జరుపుల లక్ష్మీ- తిరుపతి యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపిక కావడం జరిగిందని లక్ష్మీ - తిరుపతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత 5 సంవత్సరాలు ప్రతాప్ నగర్ గ్రామ సర్పంచ్ గా,యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి గా పని చేసి,కాంగ్రెస్ పార్టీ అధికారమే లక్ష్యంగా పనిచేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ ఎన్నికకు సహకరించిన దేవరకొండ నియోజకవర్గ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ కు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. ఎన్నిక కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్క యువజన, కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన

జనసముద్రం న్యూస్ భీమారం: భీమారంమండలంలోనిమద్దికల్ కొత్తపల్లి వరిధాన్యంకొనుగోలుకేంద్రాలనుమంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సభావాత్మోతిలాల్గురువారంపరిశీలించారుఅనంతరంరైతులతోమాట్లాడిసమస్యలు తెలుసుకున్నారు వారి వెంట భీమారం తహసిల్దార్ ఎం సదానందం



ఉన్నారు

# టీ ఏస్ యూటీఎఫ్ జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక




మహబూబాబాద్ జిల్లా
జనసముద్రం న్యూస్ రిపోర్టర్
గంగారం,డిసెంబర్5:
టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శిగా ఈసం నరసింహారావు జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులుగా బత్తుల శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
ఇటీవల జరిగిన యూటీఎఫ్ జిల్లా మహాసభలో కొత్తగూడా మండలంలోని ఒట్టాయి ప్రాథమిక పాఠశాలకు చెందిన ఈసం నరసింహారావు జిల్లా కార్యదర్శిగా జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ గా బత్తుల శ్రీనివాస్ లు ఏకగ్రీవంగా ఎన్నికైనందున కొతగూడ గంగారం మండల శాఖల పక్షాన మండల అధ్యక్షులు పూనెం రాంచందర్ ప్రధాన కార్యదర్శి బొడ మంగిలాల్ అడ్వైసర్ కమిటీ సభ్యులు మలకం వీరాస్వామి.పున్నం కొమురయ్య యూటీఎఫ్ నాయకులు సువర్ణపాక సమ్మయ్య శ్రీనివాస్ ఇర్ప నారాయణ వజ్జ శ్రీరాములు మోహన్ లాల్ జెజ్జరి శివ కృష్ణ తుర్స శ్రీరాములు జయసుధ ఈరులాల్ లు నూతనంగా ఎన్నికైన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేశారు.వారు ఇరువురు మాట్లాడుతూ ఉమ్మడి మండలాల పరిధిలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ ఎదుగుదళలో మా వంతు క్రియా శీలక పాత్ర పోషిస్తామని తెలియ చేశారు.

# యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శిగా సత్యనారాయణ



జనసముద్రం డిసెంబర్ 05 : డిండి :- యువజన కాంగ్రెస్ మండల కార్యదర్శిగా నల్లగొండ జిల్లా డిండి మండలం నిజాం నగర్ గ్రామానికి చెందిన వింజమూరి సత్యనారాయణ ఎన్నికైనట్లు గురువారం ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవకాశానిచ్చిన దేవరకొండ నియోజకవర్గ శాసనసభ్యులు బాలునాయక్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.అదేవిధంగా మండల అధ్యక్షుడు నల్లవెల్లి రాజేష్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతినేని వెంకటేశ్వరరావు,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర రాంసింగ్ నాయక్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ,యువజన కాంగ్రెస్ నాయకులకు,పలువురు ముఖ్య నేతలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు,గ్రామస్థాయి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.మండలంలోని యూత్ కాంగ్రెస్ బలోపేతానికి ఎల్లవేళలా తనవంతు కృషి చేస్తానన్నారు.

# ఘట్కేసర్ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా బొక్క సంజీవరెడ్డి



మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (డిసెంబర్.05)
జనసముద్రం న్యూస్ ఘట్కేసర్:-తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో భాగంగా ఘట్కేసర్ మున్సిపల్ యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో రెండోసారి విజయం సాధించిన బొక్క సంజీవరెడ్డి.గత రెండు నెలల ముందు జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో ఘట్కేసర్ మున్సిపల్ లో ముగ్గురు వ్యక్తులు పోటీలో నిలువగా నిన్న సాయంత్రం ఫలితాలు వెల్లడించారు.ఈ ఫలితాల్లో బొక్క సంజీవరెడ్డి అధ్యక్షులుగా గెలుపొందారు.బొక్క సంజీవరెడ్డి మాట్లాడుతూ గతంలో పార్టీ అధికారంలో లేకున్నా యువజన కాంగ్రెస్ అధ్యక్షునిగా ఉంటూ పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయడం జరిగింది.మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలు పార్లమెంట్ ఎన్నికల అభ్యర్థుల విజయానికి కృషి చేయడం జరిగింది.యువజన కాంగ్రెస్ ఎన్నికలు నాకు సహకరించిన నియోజకవర్గ ముఖ్య నాయకులు ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్,మాజీ ఎమ్మెల్యే మలిపేది సుధీర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,మున్సిపల్ చైర్మన్ పావని జంగయ్య యాదవ్,మున్సిపల్ అధ్యక్షులు ముత్యాలు యాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంచేందర్ రెడ్డి,కౌన్సిలర్లు,ముఖ్య నాయకులకి,వారితోపాటు ముఖ్యంగా యువజన కాంగ్రెస్ నాయకులకు,మిత్రులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది.

# అయ్యప్ప స్వామి మహా పడిపూజలో పాల్గొన్న పొట్టోల శ్యామ్ గౌడ్



యాదాద్రిభువనగిరిజిల్లా డిసెంబర్.05, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం పడమటి సోమారం గ్రామంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు సంధిగారి బసవయ్య,పిఎసిఎస్ డైరెక్టర్ గడ్డం బాలకృష్ణ గౌడ్,మాజీ ఎంపీటీసీ సభ్యులు గోలి నరేందర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్,నాయకులు అల్వ గోపాల్ రెడ్డి,బుర్రి బాలచందర్ గౌడ్,రవి శేఖర్,కిషోర్ రెడ్డి,స్వాములు ఆంజనేయులు.ఆల్వా రామకృష్ణారెడ్డి,శ్రీనివాస్ గౌడ్.శ్రీశైలం,బుర్రి బిక్షపతి,మేగోటి ప్రవీణ్,తదితర స్వాములు మరియు భక్తులు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి పడిపూజలలో పాల్గొన్న కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్



కూకట్ పల్లి ప్రతినిధి
జన సముద్రం డిసెంబర్ 05
కూకట్ పల్లి నియోజకవర్గంలోని మాతృశ్రీ వాస్తవ్యుడు శ్రీనివాస్ రెడ్డి , అనిల్ చౌదరి మరియు అల్లాపూర్ డివిజన్ జనసైనికుడు బండారు ప్రసన్నాంజనేయులు స్వామి ఆహ్వానం మేరకు అయ్యప్ప స్వామి పడిపూజలలో పాల్గొన్న కూకట్ పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్మరియుజనసేనపార్టీ నాయకులు కొల్లా శంకర్, కలిగినీడి ప్రసాద్, అడబాల షణ్ముఖ ,పవన్ నాయుడు స్వామి , పోలెబోయిన శ్రీనివాస్ , పులగం సుబ్బు తదితరులు.

# నూతన స్వీట్ షాప్ ప్రారంభోత్సవానికి ప్రత్యేక అతిథిగా పాల్గొన్న ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్



కూకట్ పల్లి ప్రతినిధి
జన సముద్రం డిసెంబర్ 05
కూకట్ పల్లి నియోజకవర్గంలోని 9వ ఫేస్ లో భక్తాంజనేయ సురిచి తాపేశ్వరంకాజా (1939) స్వీట్ షాప్ అధినేత మల్లి బాబు ఆహ్వానం మేరకు ప్రత్యేక అతిథిగా పాల్గొన్న కూకట్పల్లి జనసేన పార్టీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ మరియు కూకట్ పల్లి జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్ ,ఆవుల రంగబాబు , పోలేబోయిన శ్రీనివాస్ ,శంకర్ రావు, బండిరెడ్డి గోపి , శ్రీనుబాలాజీ, పుల్ల సందీప్ , పులగం సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# ఎర్రోళ్ల చైతన్య హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు

**- చైతన్య గతంలో యెన్ ఎస్ యూ ఐ ఎల్కతుర్తి మండల అధ్యక్షునిగా పని చేశారు.**
**- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ గెలవటానికి ఎంతో కృషి చేశారు.చైతన్య**



జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ డిసెంబర్5: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గత రెండు నెలల క్రితం కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఎన్నికలు నిర్వహించగా ఎన్నికల ఫలితాలలో ఎల్కతుర్తి మండలంలోని కోతులనడుమ గ్రామానికి చెందిన ఎర్రోళ్ల చైతన్య హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు చైతన్య గత పది సంవత్సరాలుగా పార్టీ కోసం ధర్నాలు,నిరసన,కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గెలవటానికి ఎంతో కృషి చేశారు.చైతన్య గతంలో యెన్ ఎస్ యూ ఐ ఎల్కతుర్తి మండల అధ్యక్షునిగా పని చేశారు. ఈయన గెలుపు కోసం పని చేసిన యువజన కాంగ్రెస్ కార్యకర్తలకు సహకరించిన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,పొన్నం అనూప్ టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ అట్టాసిటీ రాష్ట్ర ఇంచార్జ్ తిప్పారపు సంపత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి మాజీ మండల అధ్యక్షులు సుకినే సంతాజి మండల ప్రధాన కార్యదర్శి గొర్రె మహేందర్ సిద్దిపేట జిల్లా మాజీ జనరల్ సెక్రెటరీ మండ సుమన్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు

# కాంగ్రెస్ ప్రభుత్వం లో తెలంగాణ అక్రమ కేసులకు అడ్డగా మారిపోయింది



**- మాజీమంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిల అరెస్టు అప్రజాస్వామికం**
**- హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్**

జనసముద్రం న్యూస్ హుస్నాబాద్ డిసెంబర్ 05: మాజీ మంత్రి హరీష్ రావును, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడికౌశిక్రెడ్డిలనుఅరెస్టుచేయడంఅప్రజాస్వామికమని,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక తెలంగాణ రాష్ట్రం అక్రమ కేసులకు అడ్డంగా మారిపోయిందని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ ఆరోపించారు. గురువారం ఒక ప్రకటనలో మాజీ మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి హరీష్ లను అక్రమంగా అరెస్టు చేశారని సతీష్ కుమార్ తీవ్రంగా ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరకాలం అవుతున్న ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోవడంపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, ఫోన్ ట్యాపింగ్ పై ఫిర్యాదు చేయడానికి వెళితే, బంజారాహిల్స్ సిఐ దరఖాస్తు తీసుకోకుండా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని రెచ్చగొట్టే విధానంగా మాట్లాడి.. తెల్లవారుజామున ఎమ్మెల్యే ఇంటిముందు పోలీసులను మోహరించి అక్రమ అరెస్టు చేయాలని చూస్తున్న పోలీస్ అధికారులు,ప్రభుత్వానికి కొమ్ముకాస్తున్నారని,అధికారం ఎవరికి ఎప్పటికీ శాశ్వతం కాదని ఎప్పుడు ఒక్కటే ప్రభుత్వం ఉండదని అధికారులు గుర్తుంచుకోవాలని అన్నారు.ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన మాజీ మంత్రి హరీష్ రావును అక్రమంగా అరెస్టు చేసి గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ కు అక్రమంగా ఎలా తరలిస్తారని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టిన ప్రజలకోసమే పనిచేస్తామని,చెప్పిన ఆరు గ్యారంటీలను అమలు చేసేదాకా ప్రభుత్వాన్ని నిగ్గదీసి నిలదీస్తూ ప్రజల పక్షాన పోరాటం చేస్తామన్నారు.

# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన మాజీ మంత్రి,ఎమ్మెల్యేలు తన్నీరు హరీష్ రావు,గుంటకండ్ల జగదీష్ రెడ్డి అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాము:-జక్కి నాగేష్ బిఆర్ఎస్వి జిల్లా ప్రధాన కార్యదర్శి



యాదాద్రి భువనగిరి జిల్లా
డిసెంబర్.05,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:
జనసముద్రం న్యూస్ బీబీనగర్:-ప్రజా పాలన అంటే ప్రశ్నించే వాళ్ల గొంతు నొక్కడమేనా రేవంత్ రెడ్డి ?మా పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్ళడం కూడా రేవంత్ రెడ్డికి ఇష్టం లేకపోతే మా నాయకులను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యమా ?ఇందిరమ్మ రాజ్యం పేరుతో తెలంగాణను రావణకాష్టం చేస్తున్న రేవంత్ రెడ్డి,ఏడాది కాలం ప్రజలకు చేసింది ఏమీ లేదు.బీఆర్ఎస్ నేతల ఇంటికి వెళ్లి అక్రమ అరెస్టులు చేసి,నిర్బంధాలతో పాలన కొనసాగించవచ్చునుకుంటే అది మీ భ్రమే.ఎన్ని కేసులు పెట్టినా,ఎన్ని అక్రమ నిర్భందాలు చేసిన ప్రభుత్వాన్ని ప్రశ్నించే వాళ్లు మరింత మంది పుట్టుకొస్తారు.
కాంగ్రెస్ పార్టీ - రేవంత్ రెడ్డి అంగట్లో ఆడిస్తున్న ఆటలో పోలీసులు కీలు బొమ్మలు కవ్వొదని విజ్ఞప్తి చేశారు.అక్రమంగా అదుపులోకి తీసుకున్న మాజీ మంత్రి,ఎమ్మెల్యేలు తన్నీరు హరీష్ రావుని,గుంటకండ్ల జగదీష్ రెడ్డిని,ఎమ్మెల్యేలు,బిఆర్ఎస్ నాయకులను తక్షణమే విడుదల చేయాలని అన్నారు.నీకు పరిపాలన చేతనైతే నువ్వు చెప్పిన ఆరు గ్యారంటీ లను అమలు పరుచూ.రేవంత్ రెడ్డి గుర్తుపెట్టుకో నిర్బంధాలతో ప్రజాపాలనను కొనసాగించలేవు.

# ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా
## బి ఆర్ ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మాట్ల రాజుకుమార్



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి డిసెంబర్5)
ఫోన్ టాపింగ్ పై ఫిర్యాదు చేయడానికి బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ వెళ్లిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అని బి ఆర్ ఎస్ సోషల్ మీడియా మాట్ల రాజుకుమార్ అన్నారు
ఇది ఏమి పాలన ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా ప్రజాస్వామ్యంలో ప్రజల చేత ఎన్నుకోబడిన ఒక ఎమ్మెల్యే పరిస్థితి ఇలా ఉంటే మరి సామాన్య జనాల పరిస్థితి ఏంటి ?రాహుల్ గాంధీ ఏమో రాజ్యాంగాన్ని కాపాడాలి అనుకుంటూ ప్రచారాలు చేస్తూ ఉంటాడు. రాజ్యాంగానికి వ్యతిరేకంగా మీ పాలన ఉంది. అక్రమంగా ఒక ఎమ్మెల్యే ఇంటిలోకి చొరబడి అక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యమా ? దళితుల కోసం పోరాడితే ఇలా కక్ష పెట్టుకుంటారా ఆరు గ్యారెంటీలు ప్రజలకు ఎప్పుడు అందుతాయని ప్రశ్నించినందుకు ఇలా కక్షపూరిత రాజకీయాలు చేయడమా? అక్రమ అరెస్టులతో అక్రమ కేసులతో కౌశిక్ రెడ్డిని ఆపలేరు. రేపు అసెంబ్లీలో ప్రజా సమస్యల పైన మిమ్మల్ని అందరిని నిలదీస్తారని కదా మా నాయకుల పైన ఇలాంటి అక్రమ కేసులు పెడుతున్నారు.అక్రమ కేసులకు లొంగేదీ లేదు ప్రజల కోసం అనునిత్యం తన గొంతు విప్పడానికి తన కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు ప్రజల కోసమే ప్రజా సమస్యలపైనే పోరాడుతూనే ఉంటాడు కౌశిక్ రెడ్డి . ప్రజా సమస్యల పైన పోరాటం చేస్తున్న పాడి కౌశిక్ రెడ్డిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు

# పందిల్ల రాజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించిన పిట్టల వెంకటేష్

చొప్పదండి(జనసముద్రం న్యూస్): చొప్పదండి పట్టణమునకు చెందిన పందిల్ల రాజయ్య గారు అనారోగ్య కారణం వలన చనిపోవడం జరిగింది. గురువారం రోజున వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన పిట్టల వెంకటేష్ రూ.5 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.



Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
శుక్రవారం 06,డిసెంబర్,2024

# క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకే సీఎం కప్ : ఎంఈఓ నాగయ్య



జనసముద్రం న్యూస్,పినపాక, డిసెంబర్ 5. గ్రామీణ స్థాయిలో క్రీడా ప్రతిభను గుర్తించి, ప్రోత్సాహం కల్పించేందుకు సీఎం కప్ ను 36 క్రీడాంశాల్లో మూడు దశల్లో పోటీలు నిర్వహిస్తామని పినపాక ఎంఈఓ నాగయ్య తెలిపారు. గురువారం పినపాక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అధ్యక్షతన వ్యాయామ ఉపాధ్యాయులతో, గ్రామపంచాయతీ సెక్రటరీలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, ఎంఈఓ నాగయ్యలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ప్రజా ప్రభుత్వం ఏర్పాటై ఏడాది పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని ఈ నెల 7 నుంచి సీఎం కప్ జరుగుతుందన్నారన్నారు. ఈ నెల 7, 8 తేదీల్లో గ్రామస్థాయిలో, 10 నుంచి 12 వరకు మండల, పురపాలిక, 16 నుంచి 21 వరకు జిల్లా, డిసెంబరు 27 నుంచి జనవరి 2వ తేదీ వరకు రాష్ట్రస్థాయిలో పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రథమ స్థానం సాధించిన వారికి బంగారు పతకంతోపాటు వ్యక్తిగత విభాగంలో రూ.20 వేలు, బృందానికి రూ.లక్ష, ద్వితీయ స్థాన పొందిన వారికి వెండి పతకం, వ్యక్తిగత విభాగంలో రూ.15 వేలు, బృందానికి రూ.75 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన వారికి కాంస్య పతకం, వ్యక్తిగత విభాగంలో రూ.10 వేలు, బృందానికి రూ.50 వేలు ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.
సీఎం కప్ క్రీడల్లో పాల్గొనేందుకు ఆసక్తి ఉన్నవారు www.cmcup2024. telangana. gov. in వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు .గ్రామ, మండల, పురపాలక స్థాయుల్లో అథ్లెటిక్స్, ఫుట్బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖో–ఖో, యోగా ఉంటాయని, జిల్లా స్థాయిలో అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాక్సింగ్, స్విమ్మింగ్, రెజ్లింగ్, బాస్కెట్బాల్, హ్యాండ్బాల్, ఫుట్బాల్, వాలీబాల్, ఖో–ఖో, యోగా, చెస్, బేస్బాల్, కిక్బాక్సింగ్, సైక్లింగ్, వుషూ, జూడో, స్నూకర్ క్రీడలను నిర్వహిస్తారని తెలిపారు.
పూర్తి వివరాలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గల పీడీ లను,పిఈటి లను,గ్రామపంచాయతీ సెక్రటరీలను, ఎంఈఓ,ఎంపీడీవో కార్యాలయంలో సంప్రదించవచ్చని తెలిపారు.
ఈ సమావేశంలో ఎంపీ ఓ వెంకటేశ్వరరావు,హెడ్ కానిస్టేబుల్దిలీప్,పిడివీరన్న,గ్రామపంచాయతీసెక్రటరీలు ,వ్యాయామఉపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, అవగాహన మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్



(జనసముద్రం న్యూస్ మునగాల ప్రతినిధి) ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు మునగాల SIప్రవీణ్ కుమార్ మండల కేంద్రం ఆకుపాముల లోని బాలుర గురుకుల పాఠశాల మరియు కళాశాల లో సైబర్ నేరాలపైన, గంజాయి,డ్రగ్స్మత్తుమందులపై,పోలీసుకళాభృందం తో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.
ఎస్సై ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు.
ప్రతి గ్రామంలో, స్కూల్లో కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అని కోరినారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. అలాగే వేధింపులపై100 కు సమాచారం ఇవ్వాలని తెలిపినారు.
లివ్యక్తిగత సమాచారం, బ్యాంకు వివరాలు, ఏటీఎం పిన్ నెంబర్లు, సోషల్ మీడియాలో బహిర్గతం చేయొద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు.మొబైల్ యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు.గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు
డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నడపవద్దు ట్రాఫిక్ రూల్స్ ను అతిక్రమించొద్దు అని అన్నారు.
యువతలోన్ యాప్ లకు దూరంగా ఉండాలన్నారు.
సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డు పెట్టుకోవాలని అన్నారు
అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థులకు అవగాహన లికల్పించారు
ఈ కార్యక్రమం నందు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శోభారాణి, అసిస్టెంట్ ప్రిన్సిపల్, గోపాలకృష్ణ, వార్డెన్ నరేష్ కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ,చారి, నాగర్జున మరియు విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గీతాంజలి ఇంటర్నేషనల్ స్కూల్ మోడల్ యునైటెడ్ నేషన్స్ కార్యక్రమంలో పాల్గొనడం మేయర్ శ్రీమతి కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం డిసెంబర్ 05 మేయర్ శ్రీమతి కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా బాచుపల్లి టమాటో రెస్టారెంట్ బాంకెట్ హాల్ లో గీతాంజలి ఇంటర్నేషనల్ స్కూల్ బౌరంపేట్ వారి ఆద్వర్యంలో నిర్వహించిన జి ఐ ఎస్ ఎం యు ఎన్ –2024 చాప్టర్1(గీతాంజలి ఇంటర్నేషనల్ స్కూల్ మోడల్ యునైటెడ్ నేషన్స్) కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.
ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ...
ప్రపంచ సమస్యలపై లోతైన అవగాహన మరియు విద్యార్థులకు ఇప్పటినుండే నాయకత్వ నైపుణ్యాలు, పరిశోధన, రచన, పబ్లిక్ స్పీకింగ్ నైపుణ్యాలు మరియు సమస్యల పరిష్కార నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి అవకాశం కల్పించడం వంటి అంశాలు మోడల్ యునైటెడ్ నేషన్స్ యొక్క ముఖ్య ఉద్దేశమని, ఎం యు ఎన్ ప్రాథమిక స్థాయి నుండి విశ్వవిద్యాలయ స్థాయిల వరకు విద్యార్థులకు అందుబాటులో ఉందని, ప్రతి వయస్సు వర్గానికి అనుగుణంగాసమావేశాలునిర్వహించబడతాయని,
అలాంటి కార్యక్రమం గీతాంజలి ఇంటర్నేషనల్ స్కూల్ వారు నిర్వహించడం సంతోషకరమని ఛైర్మెన్ శ్రీనివాసరావు,ప్రిన్సిపాల్ గాయత్రి బొర్లగడ్డ,మరియు సిబ్బందికి అభినందనలు తెలుపుతూ విద్యార్థులు భవిషత్ లో అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నానుఅని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో సీనియర్ మహిళా నాయకురాలు సబిత జలంధర్ రెడ్డి,గీతాంజలి ఇంటర్నేషనల్ స్కూల్ ఉపాధ్యాయబృందం,సిబ్బందితదితరులుపాల్గొన్నారు.

# గాంధీజ్ఞాన్ ప్రతిష్టన్ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర యువజన కార్యదర్శిగా వేమిశెట్టి రాజేందర్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 5
మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో బయ్యారం గ్రామానికి చెందిన వేమిశెట్టి రాజేందర్ గురువారం హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర యువజన కార్యదర్శిగా నిర్మించినట్లుగా రాష్ట్ర యువజన అధ్యక్షుడు సంజీవరెడ్డి తెలిపారు ఆయన మాట్లాడుతూ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అభివృద్ధికి తన ఒత్తు సాకారం అందిస్తానని అన్నారు వేమిశెట్టి రాజేందర్ మాట్లాడుతూ నా ఎంపికకు సహకరించిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ అధ్యక్షులు గున్న రాజేందర్ రెడ్డి ప్రభాకర్ రెడ్డి మధు మోహన్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువజన నాయకులు వివిధ జిల్లా యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత



కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం డిసెంబర్ 05 శేరిలింగంపల్లి నియోజక వర్గం కూకట్పల్లి డివిజన్ దీనబందు కాలనీ లో నివాసం వుండే బేగరి సరోజ(53) మరియు శివనగర్ లో నివాసం ఉండే తమ్మలి శ్రీనివాస్ (48) అనారోగ్యం తో హాస్పిటల్ లో చేరి చికిత్స అనంతరం కూకట్ పల్లి లోని కార్యాలయం లో సంప్రదించగా శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిది కి అప్లై చేయడం జరిగింది.. బేగరి సరోజ కు 60,000, తమ్మలి శ్రీనివాస్ కు 45,000 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు కావడం జరిగింది.. ఆ చెక్కులను శేరిలింగంపల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ చేతుల మీదుగా సరోజ భర్త బేగరి దశరథ్ మరియు శ్రీనివాస్ గార్లకు అందించడం జరిగింది...
ఈ కార్యక్రమంలో దత్తులూరి అశోక్,మాచర్ల విష్ణు,రఘు గౌడ్,శంకర్ రావు,పరుశురాం, అరుణ్,,రాహుల్ గైక్వాడ్, తదితరులు పాల్గొన్నారు...
ఈ సందర్భంగా వారు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి కి, జగదీశ్వర్ గౌడ్ కూకట్పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.

# నిరుద్యోగ కళాకారుల ఆత్మీయ సమ్మేళనం






ఖానాపూర్ నియోజకవర్గం
డిసెంబర్ 5 జనసముద్రం న్యూస్
ఒకప్పుడు తెలంగాణ మలిదశ ఉద్యమంలో ముందున్న కళాకారులు ఇప్పుడు వారి జ్ఞాపకాలతో అందరూ ఒకచోట చేరి ఉద్యమంలో ముందుండి నడిపించిన ఆటపాటలు గొంతుతో తెలంగాణ ఉద్యమాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన కవులు గాన గాంధర్వులు డప్పు దరువులు వెనక నుండి పాటకు జీవం పోసిన తోటి గాయకులు నేడు వెలవెలబోతు ఉన్నారు ఉద్యోగం లేక అందునీత కాలంలో ఉన్న పరికరాలు వారి వద్ద లేక నిరుత్సాహంగా ఉన్న వారు హైదరాబాదులోని రవీంద్ర భారతి లో కళాకారుల ఆత్మీయ సన్మాన సభ ఏర్పరచుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ
రవీంద్రభారతిఆత్మీయసమ్మేళనంలోమంచిర్యాలజిల్లా నిరుద్యోగ కళాకారులు హైదరాబాద్. రవీంద్ర భారతి ఆడిటోరియంలో బుధవారం జరిగిన నిరుద్యోగ కళాకారుల ఆత్మీయ సమ్మేళనంలో మంచిర్యాల్ జిల్లాలి నిరుద్యోగ కళాకారుల ఇన్చార్జి కొండుకూరి రాజు తెలిపారు.
ఈ ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర సంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సాంస్కృతిక సారథి చైర్మన్ రాష్ట్రలినూతన అధ్యక్షురాలు వెన్నెలగద్దర్ ను నిరుద్యోగ కళాకారులు శాలువాలతో, జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగామంత్రి జూపల్లి కృష్ణారావు అర్హత గల నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగ అవకాశం కల్పిస్తామని తెలిపారు. సంస్కృతిక సారధి నూతన రాష్ట్ర అధ్యక్షురాలు వెన్నెల గద్దర్ మాట్లాడుతూ నిరుద్యోగ కళాకారులు ప్రభుత్వం తరపున అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.
ఈ ఆత్మీయ సమ్మేళనంలో నిరుద్యోగ కళాకారుల రాష్ట్ర అధ్యక్షులు అనువోజ్ వెంకన్న దరువు అంజన్న నకిరికంటి కిరణ్ మంచిర్యాల్ ఇన్చార్జి కొండుకూరి రాజు తెలిపారు అన్ని జిల్లాల నుంచి నిరుద్యోగ కళాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు కళాకారులు . ఈ కార్యక్రమంలో మంచిర్యాలజిల్లా ఇన్చార్జి కొండుకూరిరాజుఆకుల నరసయ్య. ఆవునూరు సత్తయ్య. చొప్పదండి కిషన్. రేగుంట హరీష్ .సల్ల వెంకటేష్. రవికుమార్ .నరేష్ మహిళా విభాగం అధ్యక్షురాలు కొంకటి రాజేశ్వరి బత్తుల శారద. గొట్టె ఝాన్సీరాణి. మంజుల. వృత్తిక. సంగీత. తదితరులు పాల్గొన్నారు

# పలు వివాహాల కార్యక్రమాలలో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ చింతపల్లి మండల సహాయ కార్యదర్శి దండేటికార్ ప్రసాద్



డిసెంబర్05 (జనసముద్రంన్యూస్ చింతపల్లి) చింతపల్లి మండల కేంద్రంలో వింజమూర్ గ్రామం మాజీ సర్పంచ్ కొప్పుల యాదయ్య లక్ష్మమ్మ చిన్న కుమారుడు కోప్పుల వెంకటేష్ వివాహ వేడుకల కార్యక్రమం మాల్ జయ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలలో పాల్గొని అదే గ్రామానికి చెందిన యాచారం బిక్షమయ్య యాదమ్మ కుమార్తె యాచారం వరలక్ష్మి వివాహ వేడుకల కార్యక్రమం చింతపల్లి మండల కేంద్రంలో ఉన్న సాయి సుమంగళి ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చింతపల్లి మండల సహాయ కార్యదర్శి దండేటికార్ ప్రసాద్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో పందుల సత్తయ్య ఏర్పుల జంగయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు

# తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ- మహబూబాద్ డిపో ప్రజా పాలన ప్రజా ఉత్సవాలు





మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి
జనసముద్రం న్యూస్ డిసెంబర్ 5
మహబూబాద్ డిపో ప్రజా పాలన ప్రజా ఉత్సవాలు టీజీఎస్ఆర్టిసి సంస్థ వీసీ అండ్ ఎండి సజ్జనార్ ఆదేశానుసారం, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ డిపోలలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాలలో భాగంగా మహబూబాబాద్ డిపో ఆవరణలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమం డిపో మేనేజర్ ఎం శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహబూబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ విచ్చేసినారు. వారితో పాటు నాయకులు, బుజ్జి వెంకన్న 13 వ వార్డ్ కౌన్సిలర్, పోతురాజు 14 వ వార్డ్ కౌన్సిలర్, విజయ 09 వ వార్డ్ కౌన్సిలర్, బండారు వెంకన్న ఎక్స్ జెడ్పిటిసి కేసముద్రం, అంటాటి మహేందర్ రెడ్డి డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్, ఎం రామిరెడ్డి మండల కాంగ్రెస్ అధ్యకులు, లింగస్వామి కాంగ్రెస్ నాయకులు, ఖలీల్ మైనార్టీ జిల్లానాయకులుమరియు కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రయాణికులు, మహిళలు, విద్యార్థిని విద్యార్థులు, ఆర్టీసీ ఉద్యోగస్తులు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగస్తుల కృషిని మహాలక్ష్మి పథకాన్ని విజయవంతం చేస్తున్నందుకుగాను అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ మహిళా కండక్టర్ వి .ఉమ ఈ 237550 ని శాలువాతో సత్కరించినారు. తేది: 09/12/2023, న మహాలక్ష్మి పదకాన్ని ప్రవేశపెట్టినప్పటి నుండి ఆర్టీసీ మహబూబాబాద్ డిపోని లాభాల బాటలోకి అనగా 2022–23 ఆర్థిక సంవత్సరంలో 80 లక్షల నష్టాల్లో ఉన్న డిపో, 2023–24 ఆర్థిక సంవత్సరంలో 2 కోట్ల 87 లక్షల రూపాయల లాభంలోకి తీసుకురావడం జరిగిందని, గతంలో తక్కువగా ఆక్యుమెంట్స్ రేషియోతో నడుస్తున్న సర్వీస్ లు కూడా మహాలక్ష్మి పదకం ద్వారా 100% ఆక్యుపెన్సీ రేషియో కంటే ఎక్కువగా నడుస్తున్నాయని ఆయన కొనియాడారు. మహాలక్ష్మి పథకం ప్రాంభించినప్పటి నుండి మహబూబాబాద్ డిపో ఎక్స్ప్రెస్ మరియు పల్లె వెలుగు బస్సులలో 77 లక్షల మంది మహిళా ప్రయాణికులు, బాలికలు & ట్రాన్సజెండర్ ప్రయాణించి 33 కోట్ల రూపాయలు మహాలక్ష్మి పథకం ద్వారా ఆదా చేసుకున్నారని తెలిపినారు.మహబూబాబాద్ డిపో 25 కొత్త బస్సుల కొరకు రిక్వెషన్ పెట్టినామని, మహాలక్ష్మి లకు ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందని వారితో పాటు ట్రాన్స్ జెండర్లకు కూడా ఎక్స్ప్రెస్ మరియు పల్లె వెలుగు బస్సులలో ఉచిత ప్రయాణం ఇస్తున్నామని చెప్పారు. ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ ఆర్టీసీ మీద ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని ముమ్ముందు ఆర్టీసీ సంస్థ ఇంకా ఎక్కువ లాభాలలోకి వెళ్తుందని ఆయన చెప్పడం జరిగింది. ఆర్టిసి మహబూబాబాద్ డిపో ఉద్యోగస్తులు కూడా ఎక్కువగా కష్టపడి మహబూబాబాద్ డిపో ని ఇంకా లాభాల్లోకి తీసుకురావాలని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీ ఎం. శివప్రసాద్ గారు, టిఐటు శ్రీనివాస్, ఎం.ఎఫ్ పాపిరెడ్డి సెక్యూరిటీ ఇన్చార్జ్ సత్యనారాయణ, ఆఫీస్ సిబ్బంది ఎడిసెలు, ఉద్యోగస్తులు అందరూ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలు మానుకోవాలి : పగడాల సతీష్ రెడ్డి



జన సముద్రం న్యూస్,పినపాక, డిసెంబర్ 5. ప్రభుత్వ పథకాల అమలు చేయాలని డిమాండ్ చేసిన బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్రావును అరెస్ట్ చేయడం అక్రమమని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్రెడ్డి అన్నారు. గురువారం ఏడూళ్లబయ్యారం క్రాస్రోడ్లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని తరుచూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడంతొ అధికారంలో ఉంది కదా అని పార్టీ నాయకులను కక్షపూరితంగా అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులపై పోలీసులు అక్రమ అరెస్టులు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయిందన్నారు.ప్రజాస్వామ్య పద్దతిలో ప్రజల కోసం ప్రశ్నిస్తుంటే ప్రభుత్వం తట్టుకోలేక అక్రమ కేసులు పెట్టిస్తుందన్నారు.రానున్న రోజుల్లో ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు.ఈ సమావేశంలో పార్టీ ముఖ్య నాయకులు కోలేటి భవానీ శంకర్, పొనుగోటి భద్రయ్య, సొసైటీ చైర్మన్ రవివర్మ, మాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, మండల నాయకులు సాగిరాజు బుల్లిబాబు,ముక్కు వెంకటేశ్వర్రెడ్డి, కామేశ్వరరావు,షేక్ జాంగీర్ పాల్గొన్నారు.

# హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపి వాహనభారీ ర్యాలీ.. సభ

**- కాంగ్రెస్ ది అభయ హస్తం కాదు.. బస్మాసుర హస్తం...!?**
**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటు వ్యాఖ్యలు..**



(జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి) కాంగ్రెస్ ది అభయ హస్తం కాదని , భస్మాసుర హస్తమని, అధికారంలోకి వచ్చి ఏం ఉద్ధరించిందని సంబరాలు, విజయోత్సవాలు చేసుకుంటుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రశ్నించారు. బిజెపి పోరుబాట కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు , ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎర్రబెల్లి సంపత్ రావు అధ్యక్షతన హుజూరాబాద్ లో సభ నిర్వహించారు.సభప్రారంభానికిముందుహుజురాబాద్ నియోజకవర్గం లోని పలు మండలాల మీదుగా భారీవాహనర్యాలీని నిర్వహించారు.

ఇట్టి కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్సర్కార్ఏడాదిప్రజాపాలనఫెయిలయిందన్నారు. ఏడాది పాలనపై కాంగ్రెస్ విజయోత్సవాలు సంబరాలు చేసుకోవడానికి సిగ్గుండాలన్నారు.

**ప్రజాధనం దుర్వినియోగం చేసినందుకా..?**
**80వేల కోట్లు అప్పులు తెచ్చినందుకా..?**

6 గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేసినందుకా, ఆడబిడ్డలకు రూ .2500 ఇవ్వనందుకా,నిరుద్యోగులకు భృతి 4016 ఇవ్వనందుకా, రైతు భరోసా ఎగ్గొట్టినందుకా, రైతులందరికీ రుణ మాఫీ చేయనందుకా, పేదలకు ఇళ్ల స్థలాలు .. గృహ నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వనందుకా,అని కృష్ణ రెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ కోకోల్లల హామీల్లో ఏ వర్గాన్ని ఆదుకున్నదో ముందు సమాధానం చెప్పి విజయోత్సవ వేడుకలు చేసుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేశారు. అధికారం కట్టబెట్టినందుకు ప్రజానీకాన్ని ఏడిపిస్తున్నారని, అందలమెక్కి.. రాష్ట్రాన్ని ఆగం చేస్తుంద్రని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారన్నారు.కాంగ్రెస్ అధికారం కోసం ప్రజలను మోసం చేసి గద్దెనెక్కారని, 6 గ్యారెంటీలు, 420 హామీలిచ్చి ఏ ఒక్కటి అమలు చేయకుండా ఏడాది కాలం వెల్లదీసి

గొప్పలు చెప్పుకోవడానికి మళ్లీ ప్రజాధనాన్ని దుర్వినియం చేస్తూ వేడుకలు చేసుకోవడం సిగ్గు చేటన్నారు. ఎన్నికల్లో గెలుపు ఆరాటం తప్ప మరో ఆలోచన లేకుండా నోటికొచ్చిన హామీ లిచ్చారని, వాటిని నెరవేర్చలేక నేడు కాంగ్రెస్ కుంటిసాకులు చెబుతుందన్నారు. నియోజకవర్గ సభలో బిజెపి మహిళ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిర్మల రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్, ప్రోగ్రాం కో- కన్వీనర్ పుప్పాల రఘు ,జిల్లా కార్యదర్శి చెన్నమాధవుని నరసింహ రాజు, జిల్లా అధికార ప్రతినిధి మాసాడి ముత్యం రావు, హుజూరాబాద్ పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, జిల్లా అధికార ప్రతినిధి శోభన్ బాబు,మాజీ జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్, హుజూరాబాద్ పట్టణ కౌన్సిలర్లు పైల వెంకటరెడ్డి, నల్ల సుమన్ నియోజకవర్గ బీజేపీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు జీడి మల్లేష్, జమ్మికుంట మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, వీణవంక మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, ఇల్లంతకుంట మండల అధ్యకులు సింగిరెడ్డి తిరుపతిరెడ్డిలతోపాటు వినయ్, కొండల్ రెడ్డి, తూర్పాటి రాజు, తిప్పబత్తిని రాజు, నరాల రాజశేఖర్, హరీష్, యాంసాని శశిధర, పోతుల సంజీవ్, రావులవేణు మాజీ సర్పంచులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# జాతీయస్థాయి క్రీడలకు ఎంపికైన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల విద్యార్థిని..




జన సముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిధి: 29.30.2024 తేదిన హాకీ రాష్ట్రస్థాయి పోటీలు హుజూరాబాద్ లో నిర్వహించడం జరిగింది. బాలికల యు-14 విభాగంలో కరీంనగర్ జిల్లా జట్టు విజయం సాధించడం జరిగింది. కరీంనగర్ జిల్లా జట్టు విజయంలో కీలక పాత్ర పోషించిన అల్ఫోర్స్ జీనియస్ స్కూల్ విద్యార్థి పరిణిత మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి జట్టుకు ఎంపిక కావడం జరిగింది. 8.12.2024 నుండి 14.12.2024 వరకు మధ్యప్రదేశ్ లోని మాండుసర్ లో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో తెలంగాణ జట్టు తరుపున హుజూరాబాద్ కి చెందిన అల్ఫోర్స్ విద్యార్థి చిరుత పరిణిత ఆడనుంది. ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్
వి. నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ తమ విద్యార్థి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. తమ విద్యార్థులకు చదువుతో పాటు ఆటలలో కూడా ప్రోత్సాహం అందిస్తున్నాము అన్నారు. ఆటలు శారీరక, మానసిక వికాసానికి దోహదం చేస్తాయి అని తెలిపారు.

# టాలెంట్ టెస్ట్ లో సత్తా చాటిన విద్యార్థులు




యాదాద్రి భువనగిరి జిల్లా (డిసెంబర్.05) జనసముద్రం న్యూస్ మోత్కూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి టాలెంట్ టెస్ట్ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోత్కూరు విద్యార్థులు సత్తా చాటారు.పాఠశాలకు చెందిన ఏ.అక్షయశ్రీ ప్రథమ స్థానం,శివాని ద్వితీయ స్థానం,శివ తృతీయ స్థానంలో నిలిచారు.ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయుడు జినుకుల ప్రవీణ్ పాల్గొన్నారు.




# గ్రామంలో కొత్త వ్యక్తులు కనపడితే సమాచారం ఇవ్వండి - సిఐ వెంకటేశ్వరరావు.



జనసముద్రం న్యూస్ ,పినపాక , డిసెంబర్ 5. మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో మండలంలో అపరిచిత వ్యక్తులు, అనుమానితులు, తారసపడితే వెంటనే 100కు కానీ,పోలీసులకు కానీ సమాచారం ఇవ్వాలని ఏడూళ్ళ బయ్యారం సిఐ వెంకటేశ్వరరావు కోరారు . గురువారం మండల పరిధిలోని గోదావరి సరిహద్దు గ్రామాలైన చింతల బయ్యారం, రావిగూడెం గ్రామాల్లో ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. స్థానికులతో మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని , కొత్త వ్యక్తులు గోదావరి దాటి వచ్చిన వారికి ఆశ్రయం కల్పించవద్దని హెచ్చరించారు. రాత్రి వేళల్లో పడవలు నడపకూడదని సూచించారు. ఈ తనిఖీలలో అయన వెంట టిజీపీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# కూకట్ పల్లి యం.ఎల్.ఎ . యం. రిలీఫ్ అందజేయడం జరిగింది





కూకట్ పల్లి ప్రతినిధి జనసముద్రం డిసెంబర్ 05 గురు వారం నాడు క్యాంపు కార్యాలయములో యం.ఎల్.ఎ మాధవరం కృష్ణారావు చేతులు మీదుగా కూకట్ పల్లి నియోజక వర్గం కు చెందిన 24 మంది లబ్ది దారులకు సి. యం. రిలీఫ్ ఫండ్ ద్వారా రూ. 9 ,79 ,000 / - చెక్కులను అందచేశారు

# వేణును అభినందించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి భవిష్యత్తులో మారేంతో ఎత్తుకు ఎదగాలని వేణుకు పిలుపు.



చిగురుమామిడి జన సముద్రం న్యూస్ డిసెంబర్ 5: తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఎన్నికలలో కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం అధ్యక్షుడిగా బోయిని వేణుగోపాల్ గెలుపొందిన సందర్బంగా హుస్నాబాద్వ్యవసాయమార్కెట్యార్డ్చైర్మన్,చిగురుమామిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డిని బోయిని వేణు కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు.వేణుకు తిరుపతి రెడ్డి శాలువా కప్పి సన్మానం చేసి అభినందిస్తూ స్వీటు తినిపించారు.ఇలాగే కాంగ్రెస్ పార్టీలో భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు ఇంకా అధిరోహించాలని హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఎండి కుత్బుద్దిన్,యువజన నాయకులు వరుకొలు సంతోష్ , గొట్టే రఘు బాబు,జిల్లాల రమేష్,మండల నాయకులు కవ్వంపల్లి సంజీవ్,నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# రైస్ మిల్లులో సివిల్ సప్లై అధికారుల తనిఖీ




యాదాద్రి భువనగిరి జిల్లా
డిసెంబర్.05,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండలం ముక్తాపూర్ రైస్ మిల్లులో తనిఖీకి వచ్చిన సివిల్ సప్లై అధికారులకు రైస్ మిల్లు యజమాని పెద్ద షాక్ ఇచ్చాడు.2022 - 23 రబీ సీజన్ లో కొనుగోలు చేసిన ధాన్యం ప్రభుత్వానికి 1,65,000 బస్తాలు ఇవ్వాల్సి ఉండగా తనిఖీ చేస్తే 40 వేల బస్తాలు మాత్రమే ఉండడంతోఅధికారులుషాక్ కు గురయ్యారు.1,25,000 బస్తాలు షార్టేజ్ వచ్చాయి.వీటి విలువ సుమారు 10 కోట్లు ఉంటుందని అధికారులు తెలిపారు.

# హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపి వాహనభారీ ర్యాలీ.. సభ.




జనసముద్రం న్యూస్ కరీంనగర్ ప్రతినిది:

**కాంగ్రెస్ ది అభయ హస్తం కాదు.. బస్మాసుర హస్తం...!?**
**అధికారం కోసం కాంగ్రెస్ గ్యారంటీల గారడి చేసింది.. ప్రజా పాలన ఫెయిల్...**
**6గ్యారంటీలు, హామీలతో అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసింది..**
**వేలకోట్ల రైతు భరోసా ఏగనామం పెట్టింది..**
**రైతు భరోసా ఇవ్వకుండా, అరకోర రుణమాఫీ చేసి రైతు పండుగ పేరిట డ్రామాలు చేస్తుంది.**
**కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ప్రజలు దుమ్మెత్తి పోస్తున్నారు...**
**ఏం ఉద్ధరించారని సంబరాలు విజయోత్సవాలు...?**
**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఘాటు వ్యాఖ్యలు..**

కాంగ్రెస్ ది అభయ హస్తం కాదని , భస్మాసుర హస్తమని , అధికారంలోకి వచ్చి ఏం ఉద్ధరించిందని సంబరాలు, విజయోత్సవాలు చేసుకుంటుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ప్రశ్నించారు. బిజెపి పోరుబాట కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు , ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎర్రబెల్లి సంపత్ రావు అధ్యక్షతన హుజురాబాద్ లో సభ నిర్వహించారు. సభ ప్రారంభానికి ముందు హుజురాబాద్ నియోజకవర్గం లోని పలు మండలాల మీదుగా భారీ వాహన ర

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram